సూర్య
ఆదివారం
16.3.2025



# చైర్మన్‌తో ముఖాముఖి



**నూకారపు సూర్యప్రకాశరావు**
**చైర్మన్, నేటి దిన పత్రిక సూర్య**

**అమరావతి మునక ప్రాంతం అని తెలిసినా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం రాజధాని రక్షణ కోసం ప్రకాశం బ్యారేజి నుండి వైకుంఠపురం వరకు కృష్ణానదికి కరకట్ట నిర్మాణం చేపట్టనున్నట్లు వార్తలొచ్చాయి. దానివల్ల రాయలసీమకు ఇబ్బందులు వస్తాయంటున్నారు. నిజమేనంటారా?**

**– పి.చంద్రశేఖర్ రెడ్డి, కడప**

అవును శేఖర్గారూ... నేనూ విన్న వార్తల ప్రకరాం ఈ కరకట్ట సుమారు 22కిలోమీటర్లు ఉంటుందట! దీనిలో 18.5కిలోమీటర్లు అమరావతి రాజధాని ప్రాంతంలోనే ఉందట! తొలిదశలో కేవలం 7.2 కిలోమీటర్ల కరకట్టకు రెండు వైపులా రిటెయినింగ్ వాల్స్ నిర్మిస్తారు. అదే విధంగా నాలుగు వరుసల రోడ్డు నిర్మాణం జరుగుతుంది. దీనికి రు. 1300కోట్లు ఖర్చు అవుతుందని ఈ ప్రభుత్వ అంచనా.

ఇంత ప్రజాధనం దుర్వినియోగం చేస్తూ అక్కడ రాజధానిని నిర్మించడం ఆంధ్రప్రదేశ్ కు మంచిది కాదని 2014నుండి రాయలసీమ ఉద్యమకారులేకాదు,మేధావులు కూడా చెబుతూనే ఉన్నారు. కృష్ణానది పై సిద్దేశ్వరం దగ్గర కేంద్రం నిర్మించతలపెట్టిన తీగెల వంతెన నిర్మాణం బదులుగా 'బ్రిడ్జ్ కమ్ బ్యారేజీ' నిర్మించాలని కేంద్రాన్ని కోరలేని రాష్ట్ర ప్రభుత్వం ఇలా వేల కోట్లు రాజధాని రక్షణ కోసం కృష్ణానది గట్టున కుమ్మరించాలనుకోవడం విచిత్రంగా లేదూ. రాయలసీమ ప్రాంతం నుండి పారిపోయే వరద జలాలను రాయలసీమ ప్రాంతంలో ఉన్న రైతాంగానికి అందించడానికి మన తుంగభద్ర కృష్ణానదుల పై ప్రాజెక్టులను నిర్మిస్తే విజయవాడ అమరావతి ప్రాంతాలకు వరద ముప్పు తగ్గించవచ్చు అనేది. ఇప్పటికైనా ఈ ప్రభుత్వం గ్రహించి కరకట్టకు పెట్టే వేల కోట్లను రాయలసీమ ప్రాంతంలో ప్రాజెక్టులను నిర్మించడానికి పెడితే శాశ్వతముగా అమరావతి విజయవాడ నగరాలను రక్షించవచ్చును.

చిత్రమేమిటంటే, రాయలసీమ మీద బ్రిటిష్ వాళ్లే ఎక్కువ దృష్టి పెట్టి ఈ ప్రాంతంలో కరువుకష్టాలు తగ్గించేందుకు చాలా ప్రయత్నించారు. స్వాతంత్ర్యం వచ్చాకే రాయలసీమను నిర్లక్ష్యం చేయడం ఎక్కువగా కనిపిస్తుంది. ఈ ప్రాంతంలో 18వ శతాబ్దంలో దాతు, డొక్కల కరవులు వచ్చాయని చెబుతారు.వేలా మంది ఆకలితో మాడి చచ్చిపోయారని పెద్దలు గుర్తు చేస్తుంటారు. డెక్కల కరువులు కథలూ వూరూర వినబడతాయి. రాయలసీమ ప్రాంతంలో ఉన్న ప్రజలు 'అన్నమో రామచంద్ర' అని అలమటిస్తున్నపుడు, అప్పటి పాలకులుగా ఉన్న తెల్లోళ్లకు దయ కలిగి మెకెంజీ అనే అధికారి ఆధ్వర్యంలో నల్లమల దట్టమైన అడవులలో గుర్రాల పై వెళ్లి సర్వే చేయించి ప్రాజక్టుల కట్టే సాధ్యాసాధ్యదాలను పరిశీలించారు. క్రిష్ణానది సిద్దేశ్వరం దగ్గర, సప్తనదుల కలయిక తర్వాత, భారీ రెండు కొండల మధ్య చిన్న పాయగా ఉధృతంగా పారుతూ పోయే ప్రదేశంలో అలుగు నిర్మించాలని భావించారు. రాయలసీమ ,తెలంగాణా ప్రాంతంలో ఉన్న ప్రజలకు వరద నీటిని మళ్లించి కాపాడాలనే చిత్త శుద్ధితో వాళ్లు ఆపని చేశారు. సిద్దేశ్వరం-అలుగు నిర్మణానికి శంకుస్థాపన చేయడం జరిగింది.

**ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా నారాయణపేటలో జరిగిన బహిరంగసభలో రేవంత్ మాట్లాడుతు కేసీఆర్ వల్లే చంద్రబాబునాయుడుతో పంచాయితీ మొదలైనట్లు ఆరోపించాడు. ఏపీ ప్రభుత్వం ప్రతిరోజు 10 వేల క్యూసెక్కుల నీటిని తరలించుకుపోతున్నట్లు మాజీమంత్రి హరీష్ రావు పెద్దఎత్తున రేవంత్ పై ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే. చంద్రబాబుతో రేవంత్ కున్న వ్యక్తిగత స్నేహంవల్లే నీటిని తరలించుకుని వెళుతున్నా తెలంగాణ ప్రభుత్వం ఏమీ మాట్లాడటంలేదని హరీష్ తీవ్రంగా ఆరోపించారు నిజంగానే రేవంత్ చంద్రబాబుల మధ్య పంచాయితీ జరుగుతుందా?**

**వి. సంధ్యారాణి, హైదరాబాద్**

అవును నేనూ విన్నాను సంధ్యగారూ అప్పట్లో జగన్ కు అనుకూలంగా కేసీఆర్ వ్యవహరించారనే కాసేపు అనుకుందాము. కేసీఆర్ ఉదాసీనంగా వ్యవహరించబట్టే ఏపీలో ప్రాజెక్టులకు తెలంగాణ నీళ్ళని తరలించుకుని పోతున్నదీ నిజమే అనుకుందాం. మరిపుడు రేవంత్ చేస్తున్నదేమిటి ?

చంద్రబాబు ముఖ్యమంత్రి అయినదగ్గర నుండి ప్రతిరోజూ 10 వేల క్యూసెక్కుల నీటిని ఏపీ ప్రభుత్వం తీసుకుంటోందని హరీష్ చేసిన ఆరోపణలు వాస్తవమే అని అర్థమవుతోంది. ఎందుకంటే ఇపుడు రోజుకు చంద్రబాబు ప్రభుత్వం తీసుకుంటున్న 10 వేల క్యూసెక్కుల నీటికి కేసీఆర్ నిర్వాకమే కారణమని రేవంత్ అనటమే ఆశ్చర్యం. అంటే, ఇపుడు ఏపీ ప్రభుత్వం ప్రతిరోజు 10 వేల క్యూసెక్కుల నీటిని తరలించుకుపోతున్నదని రేవంత్ అంగీకరించినట్లే కదా.

ఇపుడు చంద్రబాబు ప్రభుత్వం నీటిని తరలించుకుపోవటానికి అప్పట్లో కేసీఆర్ ఉదాసీనంగా వ్యవహరించడమే కారణమని రేవంత్ అనటంలో అర్ధమేలేదు. పదేళ్ళ అధికారంలో కేసీఆర్ తప్పులుచేశారనే కదా జనాలు ఓడించి కాంగ్రెస్ కు అధికారం కట్టబెట్టింది. అప్పట్లో కేసీఆర్ చేసిన తప్పునే ఇపుడు తానూ చేస్తానని రేవంత్ అనటంలో అర్ధముందా ? తెలంగాణ ప్రయోజనాలకు కట్టుబడి ఉండటమే నిజమయితే, ఏపీ ప్రభుత్వం తీసుకుపోతున్న నీటివల్ల నిజంగానే తెలంగాణకు అన్యాయం జరుగుతున్నట్లయితే వెంటనే ఏపీ ప్రభుత్వం తీసుకువెళుతున్న నీటిని రేవంత్ అడ్డుకోవాలి. అప్పుడు కదా తెలంగాణకు రేవంత్ న్యాయంచేసినట్లయ్యేది. ఒకవేళ ఏపీ ప్రభుత్వం తీసుకెళుతున్న 10 వేల క్యూసెక్కుల నీటి విషయంలో హరీష్ ఆరోపణలు తప్పయితే అదే విషయాన్ని రేవంత్ బహిరంగంగా జనాలకు చెప్పాల్సింది. హరీష్ ఆరోపణలు ఏ విధంగా తప్పో జనాలకు వివరించుండాలి. చంద్రబాబుతో ఇపుడు తనపంచాయితీకి పదేళ్ళ కేసీఆర్ అధ్వాన్నపాలనే కారణమని రేవంత్ సమర్ధించుకుంటే తెలంగాణ జనాలు క్షమించరు.

# లెజెండ్

## తెలుగు తొలి నిఘంటువు కర్త

# మామిడి వెంకయ్య



ఆంధ్ర దీపిక పేరుతో మామిడి వెంకటార్యులు రాసిన నిఘంటువు తెలుగు భాషా చరిత్రలో ఒక నూతన ఒరవడికి నాంది పలికింది. 1806 మేలో పాశ్చాత్య పద్ధతిలో, ఆధునిక ప్రణాళికతో అకారాది క్రమంలో తొలి తెలుగు నిఘంటువును రాసిన ఘనత మామిడి వెంక య్యకే దక్కింది. ఆయన సంస్కృతంలో రచించిన శబ్దార్ధ కల్ప తరువు మొదటగా అచ్చయిన సంస్కృత నిఘంటువు, ఆంధ్ర లక్షణం, పర్యాయ పదాల రత్న మాల, శకట రేఫ లక్షణం, విశేష శబ్ద చింతామణి తెలుగు వ్యాకరణ గ్రంథాలను రచించారు. తెలుగు వ్యాకరణంలో దంత్య తాలవ్యాలను వెంకటార్యులే ముందుగా ప్రవేశ పెట్టారు. వేదాలు, ఉపనిషత్తులను అధ్యయనం చేశారు. యాజ్ఞ వల్క్యని పరాశర సంహితను తెలుగులోకి అనువదించారు. చిన్నయ సూరి, సి.పి. బ్రౌన్ నుంచి బహుజనపల్లి సీతారామాచార్యుల వరకూ, అందరికీ మార్గ దర్శనం కలిగించిన మొదటి అకారాది నిఘంటువు ఆంధ్ర దీపిక నిఘంటు కర్త పండితరాయ మామిడి వెంక య్య (1764 - 1834). రెండు వందల పదిహేనేళ్ల క్రితం 1806లో ఆంధ్ర దీపిక కూర్పు జరిగిందంటే సామాన్యమైన విషయం ఏమీ కాదు.

పంతొమ్మిదో శతాబ్దానికి ముందు తెలుగు నిఘంటువులన్నీ ప్రాచీన సంస్కృత నిఘంటువులు లాగే పద్య రూపం లోనే ఉండేవి. అకారాది క్రమంలో సామాన్యులకు అందుబాటులో లేవు. అలాంటి సమయంలో, శబ్దార్థ కల్పతరువు పేరిట సంస్కృత పదాలకు సంస్కృతంలో, తెలుగులో అర్థాలిచ్చిన నిఘంటువును వెంకయ్య సమకూర్చారు. భారతీయ భాషల్లో అకా రాది నిఘంటువుల్లో ఇదే మొదటిది. కావచ్చని కొందరు విశ్లేషకుల అభిప్రాయం. మామిడి వెంకటార్యులు 1764 మార్చి16న బందరు పరాసుపేట లోని విజయలక్ష్మీ, వెంకన్నలకు జన్మించారు. బందరులో దుకాణదారునిగా ఉన్న వెంకటార్యులు ఒక పండితునిగా, తెలుగుభాషా ఉద్ధార కునిగా ప్రశంసలందు కున్నారు. బ్రిటీషు ఈస్టిండియా కంపెనీ వారు తమ పాలనా సౌలభ్యానికి వెంకయ్య ఆంధ్రదీపిక నిఘంటువు ఉపకరిస్తుందని గుర్తించి, రాత ప్రతిని వేయి వరహాలకు కొనుక్కు న్నారు. చాలాకాలం రాత ప్రతి రూపం లోనే ఉండి పోయి, ముద్రణ

1965లో మచిలీ పట్నం లోని శ్రీవాసవీ గ్రంథ ప్రచురణ సమితి వారు శ్రీ శుద్ధ చైతన్య స్వామి వారి పరిష్కరణతో ఆంధ్రదీపికను వెంకయ్య పేరుతో 38,000 పదాలతో తొలిసారిగా ప్రచురించారు. మామిడి పాండిత్యాన్ని చూసిన విక్టోరియా రాణి బందరు వచ్చినపుడు ఆయనకు టౌన్ హాలులో "పండిత రాయలు" బిరుదునిచ్చి సత్కరించారు. ఆ టౌను హాలును ఇప్పటికీ విక్టోరియా రాణి హాలుగా పిలుస్తారు. తెలుగు భాషకు ఆయన చేసిన సేవకు సి.పి బ్రౌన్ మెచ్చి సువర్ణ కంకణం తొడిగారు. బందరు సాహితీ వేత్తలు ఆయనకు "బాల అమర్" అని బిరుదు నిచ్చారు. అమరుడు ఎలా మొదట సంస్కృత నిఘంటువు వ్రాసాడో అలానే ఆయన కూడా

1965 లో కేంద్ర ప్రభుత్వం ఆయన రచనలను అచ్చు వేయడానికి నిధులు కేటా యించింది. ఆయన "ఆంధ్ర దీపిక" ను చూసిన అప్పటి రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ దాని ప్రచురణకు నిధులు అందించారు. తెలుగు భాషకు మామిడి వెంకయ్య చేసిన సేవకు చేసిన సేవ మరువలేనిది.

**రామ కిష్టయ్య సంగన భట్ల...**
**9440595494**

## నవ కవిత్వం

### నగ్న సత్యం..!




కాలచక్ర భ్రమణంలో
జీవితం క్షణభంగురమైన
ఓ మనిషీ..!
'నిన్న' నీకు గడిచిపోయిన గతం
'రేపు' నీకు తెలియని భవితవ్యం
'నేడు' మాత్రమే నీకు అధీనం
అందుకే%ౌ
%గతాన్ని అనుభవంగా చేసుకొని
భవిష్యత్తుని ఉన్నతంగా
నిర్దేశించుకొని
వర్తమానాన్ని సద్వినియోగ
పరుచుకొని
జీవితాన్ని ఆనందమయం చేసుకో..!
అంతులేని కోర్కెలతో, ధనదాహంతో
తృప్తిలేని జీవితం కొనసాగిస్తే
కోట్లకు పడగలెత్తినా
నువ్వు నిత్య నిరుపేదవే..!
ఉన్నదానితో తృప్తిపడుతూ
ప్రశాంతమైన జీవితం సాగిస్తే
పేదరికంలో ఉన్నా
నువ్వు నిజమైన ధనికుడవే..!
ఈ నగ్న సత్యం తెలుసుకో!
కోర్కెల సుడిగుండాలలో
జీవితనౌక చిక్కుకోకుండా
చూసుకో!!

**పి.వి.ప్రసాద్**
**9440176824**

## లేఖలు


సూర్య ఆదివారం
9.3.2025
క్షీణిస్తున్న భూసారం
క్షోభిస్తున్న భూమాత

**ముఖచిత్ర కథనం**

**ఈ వారం మొబైల్ వరల్డ్ 2025 గురించి మాకు తెలియని ఎన్నో వివరాలు అంఇంచిన రచయిత వియ కుమార్‌కు ధన్య వాదాలు సందర్భాను సారం ఈ రచన ప్రచురణ బాగుంది.**
అన్ని పత్రికలకు విభిన్నంగా భిన్న అంశాలను ముఖపత్ర కథనాలుగా ప్రచురి స్తున్న మీకు, సంపాద క వర్గానికి, యాజమాన్యానికి ధన్యవాదాలు. ఈ తరహా మరిన్ని కథనాలు ప్రచురించాలని కోరుతున్నా ము. సందర్భాను సారంగా మన పత్రికలో ప్రత్యేక వ్యాసా లు రాయించి ప్రచురిస్తున్న మీకు, సంపాదక వర్గానికి కృతజ్ఒతలు. తెలుగు భాషపైనా ఓ ప్రత్యేక కాలమ్ నిర్వహిస్తే బాగుం టుంది. భాషను మర చిపోయి బావ దారిద్రంలో ఉన్న వారికి ఉపయోగ పడుతుందని నా మనవి.

**– వారాంతపు రజనీ, వరంగల్**

**–బి మధుశేఖర్, హైదరాబాద్**

**సినిమా రివ్యూలు బాగున్నాయ్**

వారం వారం విడుదలవుతున్న చిత్రా లలో మంచి చెడ్డలను, నటీ నటులు, సాంకేతిక నిపుణుల పనితీరును అర్ధవంతంగా వివరి స్తున్న విశ్లేషకు లకు ధన్యావాదా లు. ప్రధానంగా థియేటర్లలోకి రాకుండా ఓటిటికే పరిమితమవు తున్న సినిమా లపైనా విశ్లేషణలే చేస్తుండటం హర్షించదగ్గది.

**– ముక్కామలపద్మావతి, హైదరాబాద్**

**కథలు బాగున్నాయి**

వారం వారం ప్రచురిస్తున్న కథలు బాగున్నాయి కొత్త రచయితలకు మీరం దిస్తున్న ప్రోత్సాహం బాగుం ది. . రచిత కథనాన్ని బాగా నడిపిస్తున్నారు. మంచి రచ నలు అందిస్తున్న మీకు ధన్యవా దాలు

**–శ్రీవల్లి తన్మయ్, హైదరాబాద్,**

## ఎందుకనో..!




ఎన్నో చెప్పాలనుకున్నా
ఏవో పంచుకోవాలనుకున్నా
ఇంకేవో ముద్రించుకొని వెళ్తున్నా


మౌనం ప్రళయాన్నే సృష్టిస్తుంది
యుద్దాలే చేయిస్తుంది
కొన్నిసార్లు జీవితాలు కుళ్లగొట్టేస్తుంది

ఎందుకనో..! ఓ సందేహం నాలో
ఆదమరచిన సమయాన
అడుగుపడని రోజులెన్నో
గుటక దిగని గడియలెన్నో
ఓదార్పునిచ్చే మనసు దూరమై
గడిచిన లెక్కలేని రాత్రులెన్నో
ఒంటరి పోరాటలై ఒక్కోసారి
గుండెను మరింత బరువెక్కిస్తాయి

కళ్ళు జలపాతాన్ని తలపిస్తాయి
పారిజాతాల పలరింపులకోసం
ఎదురుచూస్తాయి

**వాసి జ్యోత్స్న**
**9866843005**






సూర్య బుడత

బాలల కథ

# "తమ్ముడి ప్రాణం చింటు జ్ఞానం"

చింటు తెలివైన, చురుకైన పిల్లవాడు. ఒక వేసవి రోజున, చింటు, అతని తల్లి మరియు అతని చిన్న తమ్ముడు బుజ్జి షాపింగ్ చేయడానికి బయటకు వెళ్లారు. వారు పెద్ద సూపర్ మార్కెట్ కు చేరుకున్నారు. బుజ్జి నిద్రపోతున్నాడు, కాబట్టి అమ్మ అతన్ని కారులోని సీట్లో వదిలి షాపింగ్ చేయడానికి వెళ్దామను కుంది.

చింటు ఒక వార్తా కథనాన్ని చదివాడు. అది పిల్లలను వేడి వాతావరణంలో కార్లలో వదిలివేయడం వల్ల కలిగే ప్రమాదాల గురించి ఉంది. అతను వెంటనే ఆందోళన చెందాడు, ఎందుకంటే బయట చాలా వేడిగా ఉంది.

"అమ్మా, బుజ్జిని కారులో వదిలి వెళ్లొద్దు!" చింటు అన్నాడు.

"అయ్యో, వాడు నిద్రపోతున్నాడు. నేను తొందరగా వచ్చేస్తాను" అని అమ్మ సమాధానం ఇచ్చింది.

"లేదు, అమ్మా! కారులో చాలా వేడిగా ఉంటుంది. బుజ్జికి ప్రమాదం జరుగుతుంది. పిల్లల స్వేద గ్రంథులు పూర్తిగా అభివృద్ధి చెందవు, కాబట్టి వారు పెద్దలలా చెమట పట్టలేరు. కారులో వేడి పెరిగితే, బుజ్జికి చాలా కష్టం అవుతుంది!" అని చింటు చెప్పాడు.

అమ్మ కాస్త ఆలోచించింది. "నువ్వు చెప్పింది నిజమేనా? నేను ఈ విషయం గురించి ఆలోచించలేదు" అని ఆమె చెప్పింది.

"అవును, అమ్మా! దయచేసి బుజ్జిని లోపలికి తీసుకురా. మనం అందరం కలిసి షాపింగ్ చేద్దాం" అని చింటు అన్నాడు.

చింటు చెప్పినది నిజమని అమ్మ గ్రహించింది. ఆమె వెంటనే కారు నుండి బుజ్జిని తీసుకువచ్చి, అతన్ని లోపలికి తీసుకువెళ్లింది. వారు అందరూ కలిసి షాపింగ్ చేశారు.

షాపింగ్ పూర్తయిన తర్వాత, వారు కారు వద్దకు తిరిగి వచ్చారు. కారు లోపల చాలా వేడిగా ఉందని వారు గమనించారు.


"చూశావా, నాన్నా? నువ్వు చెప్పింది నిజమే. నువ్వు నా బుజ్జి ప్రాణాలు కాపాడావు" అని అమ్మ చెప్పింది.


ఆ రోజు నుండి, చింటు మరియు అతని తల్లి ఎప్పుడూ పిల్లలను వేడి వాతావరణంలో కార్లలో వదిలివేయలేదు.





**నీతి:** పిల్లలను, ముఖ్యంగా చిన్న పిల్లలను వేడి వాతావరణంలో కార్లలో వదిలివేయడం చాలా ప్రమాదకరం. పిల్లల స్వేద గ్రంథులు పూర్తిగా అభివృద్ధి చెందకపోవడం వల్ల వారు పెద్దల వలె వేడిని తట్టుకోలేరు. పిల్లలు ఎప్పుడూ వేడి వాతావరణంలో కార్లలో ఒంటరిగా ఉండకూడదు.

– మండా వెంకట అప్పారావు (9347589272)









# సమ్మర్లో తప్పకుండా వాడాల్సిన ఫేస్ ప్యాక్స్ !



వేసవిలో తీవ్రమైన ఎండ, చెమట, కాలుష్యం వివిధ చర్మ సమస్యలను కలిగిస్తాయి. కాబట్టి మన చర్మానికి ప్రత్యేక శ్రద్ధ అవసరం. ఈ సీజన్లో, చర్మాన్ని చల్లబరచడానికి , రిఫ్రెష్ చేయడానికి సహజమైన ,ఇంట్లో తయారుచేసిన ఫేస్ ప్యాక్లు చాలా ప్రయోజనకరంగా ఉంటాయి. ఈ ప్యాక్లు చర్మాన్ని హైడ్రేట్ చేయడమే కాకుండా, సూర్యుని హానికరమైన కిరణాల నుండి రక్షణ కల్పించడం ద్వారా ముఖాన్ని ప్రకాశవంతం చేయడంలో సహాయపడతాయి.

చర్మ రకాన్ని బట్టి వివిధ ఫేస్ ప్యాక్లను తయారు చేసుకోవచ్చు. ఇవి ప్రతి ఒక్కరి చర్మాన్ని చల్లబరచడానికి, పోషించడానికి, మెరుపును ఇవ్వడానికి అనుకూలంగా ఉంటాయి. జిడ్డు చర్మం అయినా, సాధారణ చర్మం అయినా, లేదా పొడి చర్మం అయినా, వేసవిలో ఈ ఫేస్ ప్యాక్లను ఉపయోగించడం వల్ల చర్మానికి తాజాదనాన్ని , ప్రశాంతతను ఇస్తాయి. మరి ఇన్ని ప్రయోజనాలు ఉన్న సమ్మర్ ఫేస్ ప్యాక్లను ఎలా తయారు చేసుకుని వాడాలనే విషయాలను గురించి ఇప్పుడు తెలుసుకుందాం.

**సమ్మర్లో తప్పకుండా వాడాల్సిన ఫేస్ ప్యాక్స్:**

**గంధం , రోజ్ వాటర్ ఫేస్ ప్యాక్ :**

వేసవి రోజుల్లో చర్మాన్ని చల్లబరచడానికి , రిఫ్రెష్ చేయడానికి గంధం, రోజ్ వాటర్ ఫేస్ ప్యాక్ చాలా బాగా ఉపయోగపడుతుంది. గంధం చర్మాన్ని చల్లబరుస్తుంది. అంతే కాకుండా రోజ్ వాటర్ చర్మాన్ని ప్రకాశవంతంగా చేయడంలో సహాయపడుతుంది. ఇది యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలను కలిగి ఉంటుంది. ఈ ప్యాక్ వేసుకోవడం వల్ల ముఖం కాంతివంతంగా మారుతుంది. అంతే కాకుండా సూర్యుని హానికరమైన కిరణాల నుండి రక్షణ అందిస్తుంది.

**వాడే విధానం:** తగిన మోతాదుల్లో గంధపు పొడి, రోజ్ వాటర్ కలిపి మందపాటి పేస్ట్ లాగా చేసి ముఖానికి అప్లై చేయండి. 15-20 నిమిషాల తర్వాత కడిగేయండి.

**దోసకాయ, టమోటా ఫేస్ ప్యాక్ :**

దోసకాయ, టమోటా ఫేస్ ప్యాక్ వేసవిలో జిడ్డుగల చర్మాన్ని చల్లబరచడానికి , అదనపు నూనెను నియంత్రించడానికి చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. దోసకాయ చర్మాన్ని హైడ్రేట్ చేస్తుంది. టమోటాలలో ఉండే లైకోపీన్ చర్మాన్ని ప్రకాశవంతం చేయడంలో సహాయపడుతుంది. అంతే కాకుండా ఈ ప్యాక్ చర్మాన్ని రిఫ్రెష్ చేస్తుంది. మొటిమలను కూడా తగ్గిస్తుంది.

**వాడే విధానం:** కొన్ని దోసకాయ, టమోటా రసం తీసి వాటిని కలిపి ముఖానికి అప్లై చేసి 15-20 నిమిషాల తర్వాత శుభ్రం చేయండి.

**పసుపు, శనగపిండి ఫేస్ ప్యాక్ :**

పసుపులో యాంటీ బాక్టీరియల్ లక్షణాలు ఉన్నాయి. ఇవి వేసవిలో వచ్చే మొటిమలను నయం చేయడంలో సహాయపడతాయి. శనగపిండి చర్మాన్ని శుభ్రపరుస్తుంది. అంతే కాకుండా ముఖాన్ని ప్రకాశవంతం చేస్తుంది. ఈ ప్యాక్ సాధారణ చర్మానికి అనువైనది. ఎందుకంటే ఇది చర్మాన్ని శుద్ధి చేసి సహజమైన మెరుపును ఇస్తుంది.

**వాడే విధానం:** పసుపు, శనగపిండిని పేస్ట్ లా చేసి ముఖానికి అప్లై చేసి, 15 నిమిషాలు ఆరనివ్వండి. తర్వాత శుభ్రం చేయండి.

**వేప, పెరుగు ఫేస్ ప్యాక్ :**

వేసవిలో మొటిమలు పెరుగుతాయి. ముఖ్యంగా చర్మంలో నూనె , ధూళి పేరుకుపోయినప్పుడు. వేపలో మొటిమలను తగ్గించడంలో సహాయపడే యాంటీ బాక్టీరియల్ లక్షణాలు ఉన్నాయి. పెరుగు చర్మాన్ని మృదువుగా , హైడ్రేటెడ్గా ఉంచుతుంది. ఈ ప్యాక్ చర్మాన్ని చల్లబరుస్తుంది. అంతే కాకుండా మొటిమల నుండి ఉపశమనం ఇస్తుంది.

**వాడే విధానం: :** కొన్ని వేప పేస్ట్తో పెరుగు కలిపి ముఖానికి అప్లై చేసి, 20 నిమిషాల తర్వాత శుభ్రం చేయండి.

**5. బంగాళదుంప, తేనె ఫేస్ ప్యాక్ :**

వేసవి రోజులలో నిర్జీవంగా మారిన చర్మానికి బంగాళదుంప , తేనె ఫేస్ ప్యాక్ చాలా బాగా ఉపయోగపడుతుంది. బంగాళదుంప చర్మాన్ని ప్రకాశవంతం చేయడంలో సహాయపడే బ్లీచింగ్ లక్షణాలను కలిగి ఉంటుంది. తేనె చర్మాన్ని హైడ్రేట్ చేసి మృదువుగా చేస్తుంది. అంతే కాకుండా ఈ ప్యాక్ చర్మం కోల్పోయిన మెరుపును తిరిగి తెస్తుంది.

**వాడే విధానం:** 1 టేబుల్ స్పూన్ బంగాళదుంప రసంలో కొన్ని తేనె కలిపి పేస్ట్ లా చేసి ముఖానికి అప్లై చేయండి. 15 నిమిషాల తర్వాత ముఖాన్ని శుభ్రం చేయండి.

# ప్రతి ఇంట్లో.. తప్పకుండా ఉండాల్సిన మొక్కలు !




కొన్ని రకాల చెట్లు, మొక్కలు చాలా అద్భుతమైన లక్షణాలను కలిగి ఉంటాయి. ఈ మొక్కలను ఇంట్లో ఉంచుకోవడం వల్ల అనేక రకాల సమస్యల నుండి ఉపశమనం లభిస్తుంది. ఈ మొక్కలు ఇంట్లోని గాలిని శుభ్రం చేయడమే కాకుండా సంపద, శ్రేయస్సు, గౌరవాన్ని పెంచుతాయి. అందుకే ఈ చెట్లు, మొక్కలు కూడా ప్రతి ఇంట్లో తప్పకుండా నాటాలి.ఈ మొక్కలు ఉన్న ఇళ్లలో శ్రేయస్సు ఉంటుంది. అంతే కాకుండా శుభం కలుగుతుందని నమ్ముతారు. ఈ మొక్కలు సంపద, ఆనందం, శ్రేయస్సును ఆకర్షిస్తాయని వాస్తు శాస్త్రంలో కూడా చెప్పబడింది. మరి ఎలాంటి మొక్కలు ఇంట్లో తప్పకుండా పెంచాలనే విషయాలను గురించి ఇప్పుడు తెలుసుకుందాం.

**జాడే మొక్క:**

చిన్న గుండ్రని ఆకులు కలిగిన ఈ అందమైన జాడే మొక్క ప్రతి ఇంట్లోనూ ఉండాలి. జాడే మొక్క ఇంటికి అదృష్టం , శ్రేయస్సును తెస్తుందని నమ్ముతారు. ఇది ఆఫీసు డెస్క్ లేదా ఇంటికి అనువైన మొక్క ఇది అభివృద్ధికి ప్రతీక అని కూడా చెబుతారు. విజయం, సంపదను ఆకర్షించడంలో జాడే మొక్క చాలా ప్రభావవంతమైనదిగా పరిగణించబడుతుంది.

**పీస్ లిల్లీ:**

పీస్ లిల్లీ అనేది ఎక్కువ కేర్ తీసుకోకపోయినా కూడా పెరిగే మొక్క. దీనిని మీరు ఇంటి లోపల లేదా ఆరుబయట కూడా పెంచుకోవచ్చు. ఇది ఇంట్లో లేదా ఆఫీసులో అదృష్టం, శాంతిని తెచ్చే మొక్కగా చెబుతారు. దీన్ని ఇంటి లోపల పెంచడం కూడా చాలా సులభం. ఇది గాలిని శుద్ధి చేసే మొక్క. అంతే కాకుండా ఇది గదిని తాజాగా ఉంచుతుంది. అంతే కాకుండా ఈ మొక్క శాంతి, సామరస్యం, ఆధ్యాత్మిక వృద్ధిని సూచిస్తుంది. శాంతిని పెంపొందించడానికి , స్థలం నుండి ప్రతికూల శక్తిని తరిమికొట్టడానికి మీరు ఇంటి ప్రధాన ద్వారం దగ్గర లేదా పడకగదిలో పీస్ లిల్లీ మొక్కను పెట్టుకోవచ్చు.

**వెదురు మొక్క:**

వెదురు మొక్క అత్యంత ప్రజాదరణ పొందిన ఇండోర్ ప్లాంట్లలో ఒకటి. దీనిని పెంచడం చాలా సులభం. ఇది ఇంటి అలంకరణకు కూడా సరైన మొక్క. ఫెంగ్ షుయ్ ప్రకారం, వెదురు మొక్క మీ ఇంటికి అదృష్టం , శ్రేయస్సును తెస్తుంది. ఈ లక్కీ వెదురు మొక్కకు నీళ్లు కూడా తక్కువగానే అవసరం అవుతాయి. మొక్కల పెరుగుదల బాగా ఉండాలంటే ప్రతి 3-4 రోజులకు ఒకసారి నీటిని మార్చాలి. ఇది ఆఫీసు డెస్క్, లివింగ్ రూమ్, బెడ్ రూమ్ అలంకరించడానికి చాలా మంచిది.

**తులసి మొక్క:**

హిందూ మతంలో తులసి మొక్క చాలా పవిత్ర మైనదిగా పరిగణించబడుతుంది. ఈ మొక్కను ఇంటి ఉత్తరం, ఈశాన్య లేదా తూర్పు దిశలో నాటి ప్రతిరోజూ పూజించడం మంచిది. మత విశ్వాసాల ప్రకారం, ఇంట్లో తులసి మొక్క ఉండటం వల్ల జీవితంలో ఆనందం, శాంతి పెరుగుతాయి. అంతే కాకుండా అనేక రకాల సమస్యలను దూరంగా ఉంటాము. తులసిని విష్ణువు, లక్ష్మీ దేవికి సంబంధించినదిగా భావిస్తారు. ఇంట్లో తులసి ఉండటం వల్ల అదృష్టం పెరుగుతుంది. అందుకే దీనిని శ్రీ తులసి అని పిలుస్తారు.

**మనీ ప్లాంట్ :**

ఇంట్లో మనీ ప్లాంట్ ఉండటం మంచిదని భావిస్తారు. దాని పేరుకు తగ్గట్టుగానే ప్లాంట్ డబ్బు సంబంధిత సమస్యలను తొలగిస్తుంది. ఈ మొక్క పెరిగే కొద్దీ, సంపద , గౌరవం కూడా పెరగడం ప్రారంభమవుతుంది. జ్యోతిష్యశాస్త్రంలో ఈ మొక్క భౌతిక సుఖాలకు అధిపతి అయిన శుక్ర గ్రహానికి సంబంధించింది.మనీ ప్లాంట్ ఇంట్లో అదృష్టాన్ని పెంచుతుంది. అంతే కాకుండా జీవితంలోకి కొత్త శక్తిని తెస్తుంది.

**తమలపాకు మొక్క:**

తమలపాకు మొక్కలు ఆరోగ్యం, శాంతి , శ్రేయస్సుకు దారితీస్తాయి. ఇంటికి అదృష్టాన్నిచ్చే ఈ మొక్కలు ప్రతికూల శక్తులను తొలగించి సానుకూలతను ఆకర్షిస్తాయి. ఈ మొక్కను ఇంట్లో ఎక్కడైనా పెంచుకోవచ్చు.ఈ మొక్కలు గాలి నుండి సాధారణ కాలుష్య కారకాలను తొలగించే సామర్థ్యాన్ని కలిగి ఉంటాయి. అంతే కాకుండా ఇంట్లో తేమను కూడా మెరుగుపరుస్తాయి.

**స్నేక్ ప్లాంట్:**

'సంస్కృత మొక్క' అని కూడా పిలువబడే స్నేక్ ప్లాంట్. కత్తుల మాదిరిగా కనిపించే పొడవైన, నిటారుగా ఉండే ఆకులను ఈ మొక్క కలిగి ఉంటుంది. వాస్తు ప్రకారం ఈ మొక్క ఇంట్లో ఆనందం, శాంతి శ్రేయస్సును అందిస్తుంది. ఈ మొక్క ప్రతికూల శక్తిని దూరం చేసి సానుకూల శక్తిని ఆకర్షిస్తుంది. అంతే కాకుండా ఆర్థిక సమస్యలను తొలగించి ఇంటికి సంపదను తెస్తుంది.

## రెండో గ్లోబల్ ఎస్ఎమ్ఆర్ఎస్సీ 2025లో దేశంలో తొలి మొబైల్ టెలి-సర్జికల్ యూనిట్

# మంత్ర ఎంను ఆవిష్కరించిన ఎస్ఎస్ ఇన్నోవేషన్స్

రోబోటిక్ శస్త్రచికిత్సల పురోగతి, భవిష్యత్తు గురించి చర్చించడానికి 150 మందికి పైగా నిపుణులతో సహా వివిధ ఖండాలనుంచి 1,200 మందికి పైగా వైద్యులు ఎస్ఎమ్ఆర్ఎస్సీలో సమావేశమయ్యారు.

ఎ దేశంలో మొట్టమొదటి, ఏకైక దేశీయ సర్జికల్ రోబోటిక్ సిస్టమ్ – ఎస్ఎస్ఐ మంత్ర తయారీదారు ఎస్ఎస్ ఇన్నోవేషన్స్, గుర్గావ్లోని లీలాలో రెండో గ్లోబల్ ఎస్ఎస్ఐ మల్టీ-స్పెషాలిటీ రోబోటిక్ సర్జరీ కాన్ఫరెన్స్ (ఎస్ఎంఆర్ఎస్సీ) 2025 ను నిర్వహించింది. రోబోటిక్ శస్త్రచికిత్సల పరివర్తన సామర్థ్యాన్ని అన్వేషించడానికి ఒకే వేదికపై సమావేశమైన 1200 మందికిపైగా ప్రపంచ ప్రఖ్యాత వైద్య నిపుణులు రెండు రోజుల కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఎస్ఎంఆర్ఎస్సీ 2025 లో అద్భుతమైన ప్రకటన, ఎస్ఎస్ ఇన్నోవేషన్స్ ఎస్ఎస్ఐ మంత్ర టెలి-సింక్ మొబైల్ యూనిట్ – "ఎస్ఎస్ఐ మంత్ర ఎం" ను ఆవిష్కరించారు. ఇది భారతదేశంలో రోబోటిక్ శస్త్రచికిత్స, టెలిమెడిసిన్ రంగాలను మార్చడానికి మొట్టమొదటి ఆవిష్కరణ.







ఈ విప్లవాత్మక మొబైల్ టెలి-సర్జికల్ యూనిట్ వైద్య సాంకేతిక పరిజ్ఞానాన్ని అభివృద్ధి చేయడం, ఆరోగ్య సంరక్షణ మౌలిక సదుపాయాలను పునర్నిర్వచించడం, అత్యాధునిక శస్త్రచికిత్సలను అందరికీ అందుబాటులోకి తేవడంలో ఎస్ఎస్ ఇన్నోవేషన్స్ అచంచల నిబద్ధతను ప్రతిబింబిస్తుంది. ఈ పురోగతితో, ఎస్ఎస్ ఇన్నోవేషన్స్ మెడ్-టెక్ సరిహద్దులను చెరిపేసి, శస్త్రచికిత్స మౌలిక సదుపాయాలను విప్లవాత్మకంగా మార్చి, రోబోటిక్ శస్త్రచికిత్స, ఆరోగ్య-సాంకేతిక ఆవిష్కరణలలో భారతదేశ స్థానాన్ని సుస్థిరం చేసింది.

ఈ సందర్భంగా ఎస్ఎస్ ఇన్నోవేషన్స్ వ్యవస్థాపకుడు, చైర్మన్, సీఈఓ డాక్టర్ సుధీర్ శ్రీవాస్తవ మాట్లాడుతూ, "ఎస్ఎస్ఐ మంత్రఎం ఒక మొబైల్ టెలిసర్జికల్ యూనిట్ కంటే ఎక్కువ. హై-స్పీడ్ టెలికమ్యూనికేషన్, శాటిలైట్ కనెక్టివిటీతో ఇది భౌగోళిక అడ్డంకులను చెరిపేస్తుంది. నిరుపేదల ప్రాణాలను కాపాడే రోబోటిక్-సహాయక శస్త్రచికిత్సను అందిస్తుంది. టెలి-సర్జికల్ విధానాలకు మించి, శస్త్రచికిత్స విద్య, టెలి-మెంటరింగ్, రియల్-టైమ్ రోగి డేటా విశ్లేషణలకు ఎస్ఎస్ఐ మంత్రఎం ఒక శక్తివంతమైన వేదిక. నిరంతర పరిశోధన, ఆవిష్కరణలతో అత్యాధునిక రోబోటిక్ శస్త్రచికిత్స అత్యంత అవసరమైన వారికి చేరే దిశగా ఎస్ఎస్ఐ కీలక అడుగు వేస్తోంది" అన్నారు.

అత్యాధునిక టెలిసర్జరీ సామర్థ్యాలను కలిగి ఉన్న ఎస్ఎస్ఐ మంత్రఎం మారుమూల ప్రాంతాలకు ప్రపంచస్థాయి రోబోటిక్-సహాయక విధానాలను అందించడం ద్వారా శస్త్రచికిత్సలకు ఉన్న అడ్డంకులను చెరిపేస్తుంది. టెలి-సింక్ మొబైల్ యూనిట్ రిమోట్, ఆన్-సైట్ శస్త్రచికిత్సా బృందాల మధ్య రియల్-టైమ్ సహకారాన్ని ప్రారంభించడానికి ఎస్ఎస్ఐ మంత్ర సర్జికల్ రోబోటిక్ సిస్టమ్, హై-స్పీడ్ కనెక్టివిటీ, అధునాతన సర్జికల్ రోబోటిక్స్ లను ఏకీకృతం చేస్తుంది. ఈ ఆవిష్కరణ నిపుణులైన శస్త్రచికిత్సా నిపుణులైన శస్త్రచికిత్సలను తక్కువ జాప్యంతో నిర్వహించడానికి, మార్గనిర్దేశం చేయడానికి అధికారం ఇస్తుంది. అధునాతన శస్త్రచికిత్స సంరక్షణను గతంకంటే మరింత అందుబాటులో ఉంచుతుంది.

ఈ సందర్భంగా ఆవిష్కర్త, విద్యా సంస్కర్త సోనమ్ వాంగ్ చుక్ మాట్లాడుతూ, "ఒక వైద్యుడు రోగులను నయం చేసినట్లే, పర్యావరణ ఇంజనీర్ గ్రహాన్ని నయం చేస్తాడు. దాని రుగ్మతలను నిర్ధారిస్తాడు, సమతుల్యతను పునరుద్ధరిస్తాడు. సృజనాత్మకత, సుస్థిర సాంకేతిక పరిజ్ఞానం, కమ్యూనిటీ-ఆధారిత పరిష్కారాలను ఉపయోగించడం ద్వారా, పర్యావరణ సంరక్షణను ప్రజాస్వామ్యీకరించవచ్చు, సుస్థిరతను అందరికీ అందుబాటులో ఉంచవచ్చు. ఆరోగ్యకరమైన గ్రహం అంటే కేవలం దర్శనం మాత్రమే కాదుబీ ఇది న్యాయమైన, అభివృద్ధి చెందుతున్న భవిష్యత్తుకు అవసరం" అన్నారు.

## కాస్మిక్ వెలుగుల జాడకై మరో ప్రయాణం...!



ఆది మానవుల నుంచి నేటి ఆధునిక మానవుల దాకా,శతాబ్దాల నాగరికత వినీలాకాశంలోని అనంత నక్షత్రాల ఆవిర్భావం గురించి అన్వేషణ కొనసాగిస్తూనే ఉంది.అసలు ఈ విశ్వం ఎలా ఏర్పడింది? గెలాక్సీలు, నక్షత్రాలు, గ్రహాలు వంటివన్నీ ఎలా ఏర్పడ్డాయి? భూమి లాంటి గ్రహాలు ఇంకా ఏమైనా వున్నాయా?మన లాంటి మనుషులు అంతరిక్షంలో వుండే అవకాశం ఎక్కడైనా వుందా?వాతావరణం మరియు నీళ్ళు ఇంకా ఎక్కడైనా వున్నాయా?వంటి ఎన్నో కోటానుకోట్ల ప్రశ్నలపై మనిషి జిజ్ఞాస,నిరంతర శోధన కొనసాగుతూనే వుంది.అనంత విశ్వ రహస్యాలను అధ్యయనం చేయడమే అంతిమ లక్ష్యంగా ఆల్బర్ట్ ఐన్ స్టీన్, స్టీఫెన్ హాకింగ్ వంటి ఎంతోమంది శాస్త్రవేత్తలు తమ జీవితాల్నే త్యాగం చేశారు.తాజాగా అమెరికా అంతరిక్ష పరిశోధనా సంస్థ నాసా చేపట్టిన భారీప్రయోగం స్పియరెక్స్ టెలిస్కోప్ అబ్జర్వేటరీ మళ్ళీ యావత్ ప్రపంచానికి ఓ సరికొత్త సవాల్ గా మారింది.ఎలాన్ మస్క్ కు చెందిన స్పేస్ ఎక్స్ సంస్థ ఆధ్వర్యంలో కాలిఫోర్నియా నుంచి స్పియరెక్స్ టెలిస్కోప్ అబ్జర్వేటరీ ను, నాలుగు ఉపగ్రహాలతో కలిపి నాసా విజయవంతంగా అంతరిక్షంలోకి పంపింది.

అనంత విశ్వానికి సంబంధించిన పూర్తి ఖగోళ సమాచారం, అంతరిక్షపు పూర్తి చిత్ర పటం ను మానవాళికి అందించే ప్రధాన లక్ష్యంతో ఈ టెలిస్కోప్ అబ్జర్వేటరీ పనిచేస్తుంది.పాలపుంతల ఆవిర్భావం ఎలా జరిగింది? బిగ్ బ్యాంగ్ కు సంబంధించిన కాస్మిక్ వెలుగుల జాడ ఎలా వుండేది? గెలాక్సీల సంఖ్య ఎంత? వంటి ఎన్నో సందేహాలకు త్వరలోనే మనం జవాబులు వెతక వచ్చు.ఇప్పటివరకు మన విజ్ఞానప్రగతి చూడని కొత్త కోణంలో విశ్వాన్ని ఆవిష్కరించబోతుంది ఈ ప్రయోగం.ఈ అబ్జర్వేటరీ తో పాటు అంతరిక్షంలోకి వెళ్ళిన నాలుగు ఉపగ్రహాలు సూర్యుని ఉపరితల వాతావరణాన్ని అధ్యయనం చేస్తాయి.మన సౌర కుటుంబానికి సూర్యుడే అధిపతి.సూర్యుని ఆవిర్భావం గురించి సమగ్ర శాస్త్రీయ సమాచారం పొందితేనే మనం విశ్వ సరిహద్దుల అంతాన్ని చూడగలం.అనంత శక్తి విషయంలో సూర్యుని ఉపరితలంపై జరిగే రసాయన చర్యలపై శాస్త్రవేత్తలకు ఎన్నో అంతుచిక్కని ప్రశ్నలు శతాబ్దాలుగా ప్రయాణం చేస్తూనే వున్నాయి.ఏనాటికైనా సూర్యుని పై మనిషి అడుగులు పెట్టాల్సిన అవసరం కోసం మానవ ప్రయత్నం ఎప్పటికీ కొనసాగుతూనే వుంటుంది.

488 మిలియన్ డాలర్ల వ్యయంతో నిర్మించిన ఈ టెలిస్కోప్ అబ్జర్వేటరీ దాదాపు 500కెజీ ల బరువు ఉంటుంది.కోన్ ఆకారంలో ఉండే ఈ అబ్జర్వేటరీ పరారుణ కిరణాల సాయంతో అందమైన అంతరిక్షాన్ని పరిశీలిస్తూ ఆరు నెలలకొకసారి తాను దర్శించిన ఖగోళ పటానికి సంబంధించిన 3డీ చిత్రాన్ని రూపొందిస్తుంది.ఈ టెలిస్కోప్ అబ్జర్వేటరీ అందించే ఖగోళ సమాచారం విశ్లేషణలో జేమ్స్ వెబ్ టెలిస్కోప్, హబుల్ టెలిస్కోప్ లు కూడా సహాయకారిగా వుండబోతున్నాయి.స్పియరెక్స్ అబ్జర్వేటరీ రెండు సంవత్సరాల పాటు అంతరిక్షంలో తన విధులను నిర్వర్తిస్తూ విశ్వానికి సంబంధించిన సమగ్ర ఖగోళ సమాచారం తో పాటు, బిగ్ బ్యాంగ్ కు సంబంధించిన ఎన్నో రహస్యాల గుట్టును విప్పనుందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు.దీనిలోని పరారుణ డిటెక్టర్ లను రక్షించడానికి -210 డిగ్రీ సెల్సియస్ ఉష్ణోగ్రత వద్ద వుంచారు.మానవ కళ్ళు సైతం చూడలేని అదృశ్య రంగులను కూడా స్పియరెక్స్ పసిగడుతుంది.స్పియరెక్స్ అందించే అంతరిక్ష చిత్రపటం ద్వారా నక్షత్రాల,గ్రహాల అంతర్గత నిర్మాణం తో పాటు ముఖ్యంగా ఖగోళంలో నీటి వనరులు ఎక్కడైనా వున్నాయా అన్నది సూక్ష్మంగా అధ్యయనం చేయనున్నారు.

20వ శతాబ్దపు శాస్త్రవేత్తల అన్వేషణలో బయటపడ్డ సంచలన సత్యాలైన గురుత్వాకర్షణ తరంగాలు, బ్లాక్ హోల్స్,విశ్వం విస్తరిస్తూనే వుంది వంటి పలు అంశాలు విశ్వాన్ని అర్థం చేసుకోవడంలో, విశ్వావిర్భావం మరియు పరిణామ క్రమంలో ఎన్నో చిక్కుముడులను సృష్టించాయి.అయినా శాస్త్రవేత్తలు తమ ఆత్మవిశ్వాసంతో, అలుపెరగని బాటసారులుగా విశ్వ రహస్యాల అన్వేషణలో శతాబ్దాలుగా సుదూర ప్రయాణం, ప్రయత్నాల పరంపరను కొనసాగిస్తూనే వున్నారు. చంద్రుడు, అంగారక గ్రహాలపై బుడి బుడి అడుగుల ప్రయాణంలో కొంత పురోగతి సాధించారు.ప్రఖ్యాత ఖగోళ భౌతిక శాస్త్రవేత్త స్టీఫెన్ హాకింగ్ అన్నట్లు "ఈ విశ్వం ఎంత పెద్దదైనా కావొచ్చు..!కానీ నీ ప్రయత్నం ముందు చాలా చిన్నదే..!". నూతనవెలుగు రాకకై చీకటి దారిలో మనిషి వేసే ప్రతి అడుగు భవిష్యత్తు తరాలకు ఓ ముందడుగే..!.శాస్త్రీయ దృక్పథంతో త్వరలోనే అంతరిక్ష పరిశోధనల్లో మనమంతా ఎన్నో విప్లవాత్మక ఫలితాలను సాధించాలని ఆశిద్దాం.

ఫిజిక్స్ అరుణ్ కుమార్ . 9394749536



# ఆంక్షలు మితిమీరి తెల్లారుతున్న అమెరికా బతుకు చిత్రం

**ట్రంప్ పరిపాలన 41 దేశాల నుండి యుఎస్ ప్రవేశాన్ని ప్రభావితం చేసే మూడు-స్థాయి ప్రయాణ పరిమితిని సిద్ధం చేస్తోంది, ఇందులో ఆఫ్ఘనిస్తాన్ మరియు భూటాన్ వంటి 11 దేశాలకు పూర్తి నిషేధం కూడా ఉంది. మునుపటి ప్రయాణ నిషేధం యొక్క గణనీయమైన విస్తరణ అయిన ఈ చర్య, సంభావ్య వలసదారులలో ఆందోళన కలిగించింది, తుది నిర్ణయాలు త్వరలో రానున్నాయి. మరింత చదవండి రష్యా, ఇరాన్, పాకిస్తాన్, ఉత్తర కొరియా: ట్రంప్ 41 దేశాలను నరికివేతపై ఉంచారు అతని చర్య వెనుక ఏమిటి? .**

**డా. ముచ్చుకోట సురేష్ బాబు, 9989988912**

ఒకవైపు అక్రమ వలసలపై ఉక్కుపాదం మోపుతున్న ట్రంప్ మరోవైపు ధనవంతులైన విదేశీయులకు “గోల్డ్ కార్డ్”ను విక్రయిస్తూ , అమెరికాలో నివసించే పని చేసే హక్కును ఇస్తుందని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తెలిపారు. %వి%5 మిలియన్ డాలర్లు రుసుము చెల్లించిన వారికి పౌరసత్వానికి తెరతీశారు. నిన్న అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ మాట్లాడుతూ యుఎస్ లో గ్రీన్ కార్డ్ శాశ్వత నివాసానికి హామీ ఇవ్వదని, అమెరికన్లు గా ఎవరు ఉండాలో ఎవరు ఉండకూడదో మేము నిర్ణయించుకుంటాము. గ్రీన్ కార్డ్ వలసదారులకు యునైటెడ్ స్టేట్స్లో ఉండటానికి నిరవధిక హక్కును ఇవ్వదని ఉపాధ్యక్షుడు జెడి వాన్స్ గురువారం తెలిపారు, ప్రతిష్టాత్మక గ్రీన్ కార్డు చెల్లుబాటుపై కొత్త చర్చను తెరలేపారు. అధికారికంగా శాశ్వత నివాసి కార్డులు అని పిలువబడే గ్రీన్ కార్డులు, విదేశీ పౌరులకు యునైటెడ్ స్టేట్స్లో నివసించే పని చేసే హక్కును మంజూరు చేస్తాయి.

**(మిగతా 8వ పేజీలో)**

## Countries under potential travel restrictions by the US

**Red List**

1. Afghanistan
2. Bhutan
3. Cuba
4. Iran
5. Libya
6. North Korea
7. Somalia
8. Sudan
9. Syria
10. Venezuela
11. Yemen

**Orange List**

1. Belarus
2. Eritrea
3. Haiti
4. Laos
5. Myanmar
6. Pakistan
7. Russia
8. Sierra Leone
9. South Sudan
10. Turkmenistan.

**Yellow List**

1. Angola
2. Antigua and Barbuda
3. Benin
4. Burkina Faso
5. Cambodia
6. Cameroon
7. Cape Verde
8. Chad
9. The Republic of Congo
10. Congo
11. Dominica
12. Equatorial Guinea
13. Gambia
14. Liberia
15. Malawi
16. Mali
17. Mauritania
18. St Kitts and Nevis
19. St Lucia
20. São Tomé and Príncipe
21. Vanuatu
22. Zimbabwe.



Source: New York Times



(7వపేజీ తరువాయి)

"శాశ్వత నివాసం" అనేది నిరవధిక నివాసానికి సంపూర్ణ హామీ కాదని వాన్స్ స్పష్టం చేశారు. జాతీయ భద్రత గురించి, అమెరికా ప్రజలుగా మనం మన జాతీయ సంఘంలో ఎవరిలో చేరాలని నిర్ణయించుకుంటామనే దాని గురించి కూడా ఇది చాలా ముఖ్యమైనది" అని వాన్స్ ఫాక్స్ న్యూస్ ఇచ్చిన ఇంటర్వ్యూలో అన్నారు. విదేశాంగ కార్యదర్శి మరియు అధ్యక్షుడు ఫలానా వ్యక్తి అమెరికాలో ఉండకూడదని నిర్ణయించుకుంటే, వారికి ఇక్కడ ఉండటానికి చట్టపరమైన హక్కు ఉండదని తెలిపారు. గత కొన్ని నెలల కిందట ఇజ్రాయెల్-హమాస్ యుద్ధానికి వ్యతిరేకంగా జరిగిన నిరసనలలో కొలంబియా విశ్వవిద్యాలయ గ్రాడ్యుయేట్ విద్యార్థి మహమూద్ ఖలీల్ పాత్ర నిర్ధారిస్తూ శనివారం అరెస్టుకు ప్రతిస్పందనగా వాన్స్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఖలీల్ గ్రీన్ కార్డును ట్రంప్ ప్రభుత్వం రద్దు చేసిందని అతని న్యాయవాది తెలిపారు, న్యూయార్క్ ఫెడరల్ జడ్జి జెస్సీ ఫర్మాన్ విచారణ జరిగే వరకు అతన్ని బహిష్కరించే ప్రయత్నాన్ని అడ్డుకున్నారు. నేర కార్యకలాపాలలో పాల్గొనడం, దేశం నుంచి ఎక్కువ కాలం గైర్హాజరు కావడం లేదా ఇమ్మిగ్రేషన్ నిబంధనలు పాటించకపోవడం వంటి పరిస్థితులలో గ్రీన్ కార్డు రద్దు చేయడానికి యుఎస్ చట్టం అనుమతిస్తుంది. గ్రీన్ కార్డ్ హోల్డర్లు యుఎస్ ప్రజల మాదిరిగానే మొదటి సవరణ హక్కులు కలిగి ఉంటారు. శాంతియుత నిరసనతో సహ రాజ్యాంగపరంగా రక్షించబడిన ప్రసంగం సాధారణంగా గ్రీన్ కార్డు రద్దు చేయడానికి కారణం కాదు. తీవ్రమైన నేరాలు లేదా ఇతర స్పష్టమైన ఉల్లంఘనలకు గ్రీన్ కార్డు రద్దు చేయబడతాయి" అని సర్కిల్ ఆఫ్ కౌన్సెల్స్ భాగస్వామి రస్సెల్ ఎ స్టామెట్స్ అన్నారు. ఇకనుండి గోల్డ్ కార్డు అమ్మబోతున్నాము" అని ట్రంప్ ఓవల్ ఆఫీస్ నుంచి అన్నారు. ప్రజలకు ఇప్పుడు గ్రీన్ కార్డు ఉంది. అది గోల్డ్ కార్డ్ కాదు. గోల్డ్ కార్డుపై దాదాపు %వి%5 మిలియన్ల ధరను నిర్ణయిస్తాము, అది మీకు గ్రీన్ కార్డు హక్కులు ఇస్తుంది, అంతేకాకుండా అది పౌరసత్వానికి మార్గం అవుతుంది తెలియజేసారు. గోల్డ్ కార్డు కొనుగోలు చేయడం ద్వారా ధనవంతులు యుఎస్ లోకి వస్తారని తెలిపారు. ఇప్పటికే ట్రంప్ వర్క్ పర్మిట్ పొడిగింపును వెనక్కి తీసుకున్న తరుణంలో హెచ్ 1 బి , ఎల్ -1 వీసా హోల్డర్లు ప్రమాదంలో ఉన్నారు. బిడెన్ ఇచ్చిన వర్క్ పర్మిట్ పొడిగింపును సవాలు చేస్తున్న రిపబ్లికన్ సెనేటర్లు, ఇప్పుడు హెచ్ 1బి ఎల్ -1 వీసా హోల్డర్లకు సంబంధించిన అమెరికా వలస విధానాలపై చర్చ తీవ్రమైంది, ఇద్దరు రిపబ్లికన్ సెనేటర్లు బైడెన్ కాలం నాటి నిబంధనలు రద్దు చేయాలని ఒత్తిడి చేసి విజయం సాధించారు. సెనేటర్లు జాన్ కెన్నెడీ రిక్ స్కాట్ ఈ నిబంధనను రద్దు చేయాలని కాంగ్రెస్ సమీక్ష చట్టం కింద తీర్మానాన్ని ప్రవేశపెట్టి ఇప్పటికే వేలమందిని సంకెళ్లతో వారి దేశాలకు పంపించారు. జనవరి 13న యుఎస్ డిపార్ట్మెంట్ ఆఫ్ హోమ్ల్యాండ్ సెక్యూరిటీ ద్వారా ఖరారు చేయబడిన నియమం, యుఎస్ లో తమ చట్టబద్ధమైన ఉపాధి స్థితిని కొనసాగించడానికి ఈ వర్క్ పర్మిట్లపై ఆధారపడే భారతీయ పౌరులు సహా అనేక మంది విదేశీ నిపుణులకు కీలకమైన జీవనాధారంగా ఉంది. వర్క్ పర్మిట్ పొడిగింపుకు రిపబ్లికన్ సెనేటర్ కెన్నెడీ విమర్శించారు, వలసదారులు సుదీర్ఘకాలం యుఎస్ అధికారులకు నివేదించకుండా ఉండటానికి ఇది అనుమతిస్తుంది అని, తద్వారా




ట్రంప్ పరిపాలన వలస చట్టాల అమలు క్లిష్టతరం చేస్తుందని అన్నారు. బిడెన్ పరిపాలనలో వలసదారులకు పని అనుమతులను స్వయంచాలకంగా 540 రోజులకు పొడిగించిందని అది అమెరికా కు ప్రమాదకరమైన నియమం. వలసదారులకు అమెరికా అధికారులకు నివేదించకుండా ఉండటానికి ఎక్కువ సమయం ఇవ్వడం వలస చట్టాలను అమలు చేయడానికి, అలాగే అమెరికన్లను సురక్షితంగా ఉంచడానికి ప్రయత్నాలను అడ్డుకుంటుంది" అని కెన్నెడీ పేర్కొన్నారు. బైడెన్ తీసుకున్న చర్యలు ఉద్దేశపూర్వకంగా సరిహద్దు భద్రత నీరుగారుస్తాయి అలాగే అమెరికన్లకు ఉద్యోగ అవకాశాలను దెబ్బతీస్తుందని సెనేటర్లు అభిప్రాయపడ్డారు. ట్రంప్ పదవీ బాధ్యతలు స్వీకరించినప్పటి నుండి ఇది అత్యంత పొడవైన బహిష్కరణ ప్రయాణం, ముఖ్యంగా భారతదేశానికి బహిష్కరణ గణనీయమైన మార్పు. అమెరికాకు అక్రమ వలసలకు ప్రధాన వనరులలో భారత్ ఒకటి. బహిష్కరించిన వ్యక్తులు భరత్ కి పంపడానికి అమెరికా సైనిక విమానం ఉపయోగించడం ఇదే మొదటిసారి అనిపిస్తుంది. సాధారణంగా, వాణిజ్య విమానాలు ఉపయోగించి బహిష్కరణలు జరుగుతాయి. 2023లో, 1,000 మందికి పైగా భారతీయులను వాణిజ్య విమానాల ద్వారా తరలించారు, కానీ తాజా చర్య ట్రంప్ వలస విధానం ప్రకారం దూకుడు వ్యవహరించడాన్ని సూచిస్తుంది. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలోని భారత ప్రభుత్వం అధ్యక్షుడు ట్రంప్తో బలమైన దౌత్య సంబంధాన్ని కొనసాగించినప్పటికీ, బహిష్కరించబడిన వ్యక్తులు వచ్చిన పంజాబ్లోని అధికారులు కఠినమైన చర్యలపై ఆందోళన వ్యక్తం చేశారు. అక్రమ వలసలపై ట్రంప్ కఠిన వైఖరిని ఖండిస్తూ, భారత ప్రభుత్వం జోక్యం చేసుకోవాలని విపక్షాలు కోరుతున్నారు. భారత సమాఖ్య ప్రభుత్వం దీనికి చాలా తీవ్రంగా పరిగణించాలి. అనేక భారతీయ రాష్ట్రాల ప్రజలను బహిష్కరించారు. విదేశాలలో మెరుగైన జీవనోపాధిని కోరడం వారి ఏకైక నేరం. ట్రంప్ మానవతా ప్రాతిపదికన తన నిర్ణయాన్ని పునఃపరిశీలించాలి. బహిష్కరించబడిన వ్యక్తులు వచ్చిన తర్వాత నేరస్థులుగా పరిగణించబడరని కూడా స్పష్టమైన హామీ లేదు. 2022 ప్యూ రీసెర్చ్ సెంటర్ నివేదిక ప్రకారం, 700,000 మందికి పైగా పత్రాలు లేని భారతీయ వలసదారులు అమెరికాలో నివసిస్తున్నారు, దీని వలన మెక్సికో ఎల్ సాల్వడార్లతో పాటు భారతదేశం అనధికార వలసలకు ప్రధాన మూడు వనరులలో ఒకటిగా నిలిచింది. అదనంగా, రాబోయే నెలల్లో దాదాపు 20,000 మంది భారతీయ వలసదారులు బహిష్కరణకు గురవుతున్నట్లు సమాచారం. భారతీయులు అమెరికాలోకి చట్టవిరుద్ధంగా చొరబడుతున్నారు, 2023లో మెక్సికో ద్వారా దక్షిణ సరిహద్దును అక్రమంగా దాటడానికి ప్రయత్నించిన 25,000 మందికి పైగా భారతీయ పౌరులను అరెస్టు చేశారు. అదేవిధంగా, ఉత్తర అమెరికా-కెనడా సరిహద్దులో అరెస్టుల సంఖ్య పెరగడానికి భారతీయ వలసదారులు దోహదపడ్డారు. వలసదారులను సంకెళ్ళు వేసి, చేతులు కట్టి, సైనిక విమానాలపై తీసుకెళ్లడం దృశ్యాలు అక్రమ వలసలపై పరిపాలన యొక్క కఠినమైన వైఖరిని మరింత బలోపేతం చేస్తాయి. ఈ చర్య అక్రమ వలసదారులకు నిరోధకంగా, సరిహద్దు భద్రతకు ట్రంప్ నిబద్ధతకు నిదర్శనంగా పనిచేస్తుంది. బైడెన్ విధానాన్ని తిప్పికొట్టడంలో ట్రంప్ విజయం సాధిస్తే, వేలాది మంది విదేశీ కార్మికులు ఉద్యోగ నష్టాలను, బహిష్కరణకు గురయ్యే అవకాశం ఉంది. అమెరికాలో 700,000 మంది పత్రాలు లేని భారతీయులు ఉన్నారని అంచనా వేయగా, పరిపాలన యొక్క దూకుడు విధానం రాబోయే సంవత్సరాల్లో పెద్ద ఎత్తున బహిష్కరణలు పెరుగుతూనే ఉంటాయని సూచిస్తుంది.



# బహుజన రాజ్యాధికార చిహ్నం కాన్షీరాం



భారతదేశ రాజకీయ వ్యవస్థలో పెను భూకంపాన్ని సృష్టించి సామాజిక రాజకీయ సాంస్కృతిక సమానత్వానికి పునాది వేసిన సామాజిక సమానత్వ సిద్ధాంతకర్త మాన్యశ్రీ కాన్షీరాం. పంజాబ్ రాష్ట్రం లోని రోపార్ జిల్లా కవాస్పూర్ గ్రామంలో హరిసింగ్, బిషన్ సింగ్ కౌర్ దంపతులకి 1934 మార్చి 15 న కాన్షీరాం జన్మించాడు. ఇక కాన్షీరాం విద్యాభ్యాసానికి వస్తే 1956లో బీఎస్సీ డిగ్రీ పూర్తి చేసి తదనంతరం డెహ్రాడూన్ లోని భారతీయ భూ వైజ్ఞానిక సర్వే విభాగంలో ప్రభుత్వ ఉద్యోగిగా పని చేస్తూ డిఫెన్స్ అండ్ రీసెర్చ్ డెవలప్మెంట్ పోటీ పరీక్షలు రాసి ఉత్తీర్ణుడై డిఫెన్స్ లేబరేటరీలో ఉద్యోగాన్ని సంపాదించాడు. 1958 లో పూనా పట్టణంలో కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో ఉన్న సెంట్రల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మిలిటరీ ఎక్స్ ప్లోసివ్స్ సంస్థలో పరిశోధనకారిగా కాన్షీరాం నియమించబడ్డాడు. కాన్షీరాం జీవితాన్ని మలుపు తిప్పిన సంఘటన రెండు ఒకటి తన సహ ఉద్యోగి ఐన గైని అంబేద్కర్ మరణ వార్త విని ఏడవడం, రెండవ సంఘటన 1963 సంవత్సరంలో కాన్షీరాం ఉద్యోగం చేస్తున్న సంస్థలో అంబేద్కర్, బుద్ధ జయంతి సెలవు దినాలను రద్దు చేయడం కాన్షీరాం గారికి అంబేద్కర్ సిద్ధాంతం పట్ల ఆకర్షణకు గురి చేశాయి. తన సహ ఉద్యోగి ఐన డి.కె. ఖపార్డే అంబేద్కర్ రాసిన కుల నిర్మూలన గ్రంధాన్ని కాన్షీరాంకి ఇవ్వడం అది చదివి అంబేద్కర్ ఉద్యమానికి ఎలాగైనా కొనసాగింపు ఇవ్వాలని నిబద్ధుడైన కాన్షీరాం తన జీవితంలో సొంత కుటుంబాన్ని, సొంత ఆస్తిని కలిగి ఉండొద్దని, వివాహం చేసుకోకూడదు అని బహుజన సమాజమే తన కుటుంబంగా నిర్ణయించుకుని 30 పేజీలతో కూడిన ఉత్తరాన్ని రాసి తల్లిదండ్రులకు పంపిస్తాడు. ఇక కాన్షీరాం ఉద్యమానికి సైకిలే ప్రధాన సాధనం సైకిల్ ముందు అంబేద్కర్ చిత్రపటం పెట్టుకుని,సైకిల్ వెనుక రొట్టెల పెన తగిలించుకొని వివిధ ప్రాంతాలకు వెళ్తూ ప్రజల దగ్గర నుండి గోధుమపిండి అడుక్కొని దారి వెంట రొట్టెలు చేసుకుని అవి తిని ఉద్యోగస్తులునీ, విద్యావంతులని కలుస్తూ అంబేద్కర్ ఉద్యమాన్ని పరిచయం చేసేవాడు. అంబేద్కర్ పుట్టిన మహారాష్ట్రలో తాను పెట్టిన రిపబ్లిక్ పార్టీ ని అంబేద్కర్ అనుచరులు ముందుకు నడిపించలేక ఒక్క సీటు కోసం పొత్తు పెట్టుకుని కాంగ్రెస్ పార్టీలో విలీనం చేయడం చూసి ఆర్పీఐ పార్టీ నుండి బయటికి వచ్చి అంబేద్కర్ సామాజిక రాజకీయ సాంస్కృతిక ఉద్యమాన్ని ముందుకు కొనసాగించడానికి మహారాష్ట్ర నుండి ఉత్తరప్రదేశ్ కి వెళ్లి అంబేద్కర్ ఉద్యమానికి ప్రాణం పోశాడు. కాన్షీరాం ఆయన సహచరులు డీ.కే.ఖపర్డే తదితర ఉద్యోగులతో కలిసి 1978 డిసెంబర్ 6న అంబేద్కర్ మహా పరినిర్యాణం చెందిన రోజున బ్యాక్వర్డ్ అండ్ మైనారిటీ కమ్యూనిటీ ఎంప్లాయిస్ ఫెడరేషన్(%దీూవీజజుఖీ%) అనే సంస్థను చాలా అట్టహాసంగా ప్రారంభించాడు ఆ సమావేశంలో 20 వేలకు పైగా ఉద్యోగులు పాల్గొన్నారు. అంబేద్కర్ కృషి ద్వారా ఉద్యోగస్తులైన వారు పే బ్యాక్ టూ సొసైటీ లో భాగంగా తమ జాతుల కోసం మేధస్సు, మనీ బ్యాంక్, టాలెంట్ అందించాలని ఉద్యోగస్తులకు దిశ నిర్దేశం చేశాడు. అదేవిధంగా 1981 డిసెంబర్ 6 న బహుజన సమాజాన్ని రాజకీయ పోరాటం వైపు నడిపించడానికి దళిత్ సోషిత్ సమాజ్ సంఘర్ష్ సమితి(డిఎస్బి4) సంస్థను స్థాపించాడు. 1932 సెప్టెంబర్ 24 న గాంధీ అంబేద్కర్ మధ్య పూనా లోని ఎర్రవాడ జైల్లో కుదిరిన ఒడంబడికె పూనా ఒప్పందం 1982 సెప్టెంబర్ 24 నాటికి ఆ ఒప్పందం కుదిరి 50 సంవత్సరాలు నిండుతాయి పూనా ఒప్పందంలో ప్రయోజనాలు పొందిన అగ్రకులాల వారు దీన్ని స్వర్ణోత్సవ సంవత్సరంగా జరుపుకుంటున్నారు కానీ ఈ ఒప్పందం మూలంగా బాధితులైన వారి మాటేమిటి వారు ఏలాంటి ఉత్సవం జరుపుకోలేరు మరేం చేయాలి, బలహీనులు తల ఉంచుకొని జీవించాలి లేదా లేచి నిలబడి ఈ ఒప్పందాన్ని వ్యతిరేకంగా ఉద్యమించాలని కాన్షీరాం నిర్ణయించుకొని మార్చి.15.1983 న సైకిల్ మార్చు వందమందితో ప్రారంభమై 40 రోజులలో 3000 కిలోమీటర్లతో ఏడు రాష్ట్రాల్లోని 53 ముఖ్య పట్టణాలు ప్రధాన సెంటర్లో ప్రచారం చేసి అగ్రకుల రాజకీయ పార్టీలు ఎస్సి ఎస్టీ బీసీ మైనార్టీలను సామాజికంగా రాజకీయంగా ఏ విధంగా దోపిడీ చేస్తున్నారో వివరించారు. లిమిటెడ్ పొలిటికల్ యాక్షన్ రాజకీయ ఉద్యమంలో భాగంగా డీఎస్బి4 ద్వారా హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో 66 మంది ఎమ్మెల్యే అభ్యర్థులని నిలబెట్టి 57,588 ఓట్లతో ఒకటి 1.20 శాతం ఓట్లు సాధించాడు దాదాపు 15 ఏళ్ల పాటు బామ్ సేఫ్ మరియు డిఎస్బి4 ద్వారా సామాజిక రాజకీయ పోరాటం చేసిన కాన్షీరాం ఇక బహుజన సమాజానికి సొంత పార్టీ ఉండాలనే అవసరతని గుర్తించి అంబేద్కర్ జన్మదినం సందర్భంగా ఏప్రిల్ .14.1984 న బహుజన సమాజ్ పార్టీ ని పెట్టడం జరిగింది. ఓటు హమారా రాజ్ తుమారా నహి చలేగా నహి చలేగా అంటూ అగ్రకుల రాజకీయ నాయకులని భయభ్రాంతులకు గురిచేశాడు. బాబా సాహెబ్ అంబేద్కర్ అసంపూర్తిగా అగిపోయిన నీ మిషనరీ వర్క్ ని కాన్షీరాం ఐన నేను పూర్తి చేస్తానని బహుజన సమాజంలో విప్లవాత్మక చైతన్యాన్ని రగిలించాడు. దేశ్ కి నేత కైసా హెూ కాన్షీరాం జైసాహెూ బి దేశ నేత ఎట్లా ఉండాలి అంటే కాన్షీరాం ల ఉండాలని బహుజనుల ద్వారా మెప్పు పొందాడు. ఏ భూమి అయితే ప్రభుత్వానిదో ఆ భూమి మనదే అంటూ ఆయన సమాజాన్ని చైతన్యపరిచాడు, కులాన్ని నిర్మూలిద్దాం బహుజన సమాజాన్ని నిర్మిద్దాం, ఎవరి జనాభా ఎంతో వారి భాగస్వామ్యం కూడా అంతే ఉండాలి, బ్రాహ్మణులు వైశ్యులు ఠాకూర్లు మినహా తక్కిన వారంతా డిఎస్బి4 అని విప్లవాత్మక స్టేట్మెంట్లతో నినదించాడు. నిధులు ఇచ్చిన వారే విధులు కూడా చెప్తారని బహుజన సమాజాన్ని ఒక నోటు ఇస్తూ ఓటు వేయమని అభ్యర్థించాడు. విద్య ఉద్యోగల్లో రిజర్వేషన్ లేకపోవడం మూలంగా 50% పైగా ఉన్న బీసీ లకు న్యాయం జరుగుతలేదాని భావించి మండల్ కమిషన్ అమలు అయ్యేలా ఢిల్లీలో 46 రోజుల పాటు మహాధర్నా చేసి నేడు 27% బీసీ లు విద్యా ఉద్యోగాల్లో రిజర్వేషన్లు పొందేలా మహోత్తరమైన పోరాటం కాన్షీరాం నిర్వహించాడు. తను బతికుండగానే బీఎస్పీని జాతీయ పార్టీగా చేయాలని భావించి ముఖ్యమంత్రి అయ్యే అవకాశం ఉన్న కాకుండా తన రాజకీయ వారసురాలుగా మాయావతిని ప్రకటించి ఆమెని ముఖ్యమంత్రిని చేసి అతి తక్కువ కాలంలోనే ఉత్తరభారతంలోని అనేక రాష్ట్రాల్లో, దక్షిణ భారతంలోని రాష్ట్రాల్లో ఎన్నికల్లో పోటీ చేసి స్వల్ప కాలంలోనే అనుకున్నట్టే బీఎస్పీ జాతీయ పార్టీ కావడంలో కాన్షీరాం గారి ఎన్నో ఏళ్ల శ్రమ, త్యాగం దాగి ఉన్నది. అలా మాయావతిని ముఖ్యమంత్రి చేసి కాన్షీరాం మహనీయుల పేరుతో అనేక విశ్వవిద్యాలయాలని నిర్మించడమే కాకుండా లక్షల ఎకరాల భూమిని పంపిణీ చేసి అతి తక్కువ కాలం లోనే ఎన్నో విప్లవాత్మక పథకాలను కాన్షీరాం వెనుక ఉండి మాయావతి ద్వారా అమలు చేయించాడు. అంబేద్కర్ ఉద్యమం తో రాజకీయంగా విజయం సాధించిన కాన్షీరాం 2001 శతాబ్దన్ని అంబేద్కర్ శకంగా ఆవిష్కరించాలంటూ 1996లో భారతదేశ పార్లమెంటులో ప్రకటించాడు. ఐదు రూపాయలు పైసలు లేనటువంటి స్థాయి నుండి హెలికాప్టర్ ఎక్కే స్థాయి వరకు బహుజన సమాజన్ని నిర్మించుకున్న కాన్షీరాం బ్రెయిన్ స్ట్రోక్ మరియు హార్ట్ ఎటాక్ అనారోగ్య కారణంతో 2006.అక్టోబర్.9 న మహాపరి నిర్యాణం చెంది అవిశ్రాంత యోధుడుగా కోట్లాదిమంది బహుజనుల గుండెల్లో అమరుడుగా నిల్చిపోయాడు. కుల రహిత సమాజాన్ని సృష్టించడానికి మీరు పాలకులు కావాలని బహుజన సమాజానికి దిశా నిర్దేశం చేసేవాడు కాన్షీరాం. నీ సమాజపు అవసరాలు అర్థం చేసుకో బాబా సాహెబ్ అంబేద్కర్ కలను సహకారం చేయాలని ఉద్యోగస్తులకి, కార్యకర్తలకి హితబోధ చేసేవాడు కాన్షీరాం. అడుక్కోవడం మానండి సొంత ఓట్లతో అధికారం సాధించాలని చెప్పేవాడు. మహాత్మా జ్యోతిరావు పూలే పోరాటాన్ని విజయవంతం చేయడమే మన లక్ష్యమని, 500 సంవత్సరాల చరిత్రను అధ్యయనం చేస్తే చాలు భావినూతన చరిత్రను నిర్మించవచ్చని, రాజకీయేతర పునాదులు బలపడితేనే రాజ్యాధికారం సాధించగలమని, పూలే, సాహు మహారాజ్, అంబేద్కర్ సిద్ధాంతం ద్వారానే బహుజనులకు రాజ్యాధికారం వస్తుందని, సామాజిక ప్రజాస్వామ్యాన్ని స్థాపించడమే నా జీవిత లక్ష్యమని, సామాజిక సమీకరణతోనే రాజ్యాధికారం సిద్ధిస్తుందని, 3% లేని బ్రాహ్మణులు కులాన్ని ఉపాయోగించుకొని రాజ్యాధికారంలో ఉంటూ ఎలా లాభ పడుతున్నారో అదే కులాన్ని ఉపయోగించుకొని మెజార్టీగా ఉన్న బహుజనులు రాజ్యాధికారాన్ని చేజికించుకొని కుల రహిత సమాజాన్ని ఏర్పాటు చేయవచ్చునని, అంతిమంగా ఈ దేశ మూలవాసులు ఐన బహుజనులు ఈ దేశాన్ని పాలించలాని చెప్తూ కాన్షీరాం నిరూపణ చేశాడు.

ఇకపోతే కాన్షీరాం మరణ తదనంతరం మాయావతి నాయకత్వంలో దశాబ్ద కాలంగా బిఎస్పి కి ఓట్లు, సీట్లు తగ్గడం బహుజనులకి బాధాకర అంశం.

ఐతే దక్షిణ భారతంలో తెలంగాణ నుండి కాన్షీరాం వెంట పదియెడేల్లా వయ–స్సు నుండే సామాజిక రాజకీయ ప్రయాణం చేసి వారి పైనే పీహెచ్డీ చేసిన డా. విశారదన్ మహారాజ్ బలహీన పడుతున్న కాన్షీరాం ఉద్యమాన్ని పునర్జీవింప చేయడానికి కాన్షీరాం మరణించిన రోజు ఐన అక్టోబర్.9 న సామాజిక రాజకీయ సాంస్కృతిక పరివర్తన మరియు భారత రాజ్యాంగ రక్షణ కోసం 2009 లో దళిత్ శక్తి ప్రోగ్రాం అనే సంఘాన్ని స్థాపించి, కాన్షీరాం వలె 14 సంవత్సరాల పాటు బలమైన సామాజిక రాజకీయ సాంస్కృతిక ఉద్యమాలతో తెలంగాణ కేంద్రంగా ఉన్న 90% బీసీ ఎస్సీ ఎస్టీ ల నామరూప గుణాల్లో మార్పు తీసుకొస్తూ బలమైన సైద్ధాంతిక నిర్మాణంతో, అమ్ముడుపోని మేధో తనంతో కూడిన క్యాడర్ ని తయారుచేసుకొని మరణం అంచులో ఉన్న కాన్షీరాం ఉద్యమానికి ప్రాణం పోశాడు. అందులో భాగంగానే 2012 లో యావత్ తెలంగాణ వ్యాప్తంగా 2,500 కిలోమీటర్ల సైకిల్ యాత్రలు, అక్టోబర్ 14బి2017 నుండి ఏప్రిల్ 14బి2018 వరకు 5,000 కిలోమీటర్ల మహా కాలి నడక, మార్చి15బి2022 నుండి ఏప్రిల్ 30బి2023 వరకు 10,000 కిలోమీటర్లు స్వరాజ్య పాదయాత్ర చేసి తెలంగాణ రాష్ట్రంలో 90% ఉన్న బీసీ ఎస్సీ ఎస్టీ ప్రజల్లో విప్లవాత్మకమైన సామాజిక రాజకీయ సాంస్కృతిక చైతన్యాన్ని రగిలించాడు. 2023 లో 15 న మహనీయుల పరంపరాన్ని కొనసాగించడంలో భాగంగా కాన్షీరాం జయంతి సందర్భంగా ముఖ్య కార్యకర్తల మధ్య పార్టీని పెట్టినప్పటికీ హైదరాబాదులోని ఎల్బీనగర్ క్రీడామైదానంలో వారు చేసిన పదివేల కిలోమీటర్ల స్వరాజ్య పాదయాత్ర ముగింపు సభ సందర్భంగా లక్షలాదిమందితో సభ నిర్వహించి సామ్రాట్ అశోకుడి ధర్మ పాలనే ఆదర్శంగా తీసుకొని కుల మత వర్గ రహిత జంబూద్వీప సమాజమే ఎజెండాగా బహిరంగ సమావేశంలో “ధర్మ సమాజ్ పార్టీ”ని ఆవిష్కరణ చేశారు. 2023 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో సైద్ధాంతిక నిబద్ధత కలిగిన నిరుపేద బిడ్డలైన 101 మంది ఎమ్మెల్యే అభ్యర్థులని ఎన్నికల బరిలో నిలిపి ఎలాంటి హంగు ఆర్భాటాలు లేకుండా మీడియాలో ఎక్కడ ప్రచారం కాకున్న, ఎన్నికల ప్రచార ఖర్చుల నిమిత్తం బడుగు బలహీన వర్గాల నుండే ఆర్థిక నిధులని సేకరించి 50,000 పైగా ఓట్లు రాబట్టి ఒక శాతం పైగా ఓట్లని సాధించి కాన్షీరాం రాజకీయేతర ఉద్యమంతో మొదట సాధించిన ఓట్లు విశారదన్ మహారాజ్ సాధించారు. అంతేకాకుండా 2024 పార్లమెంటు ఎన్నికల్లో 15 మంది ఎంపీ అభ్యర్థులను నిలిపి దాదాపు 60,000 ఓట్లని ధర్మ సమాజ్ పార్టీ అభ్యర్థులు సాధించడం గమనర్హం.

నాడు మహారాష్ట్రలో అంబేద్కర్ అనుచరుల అసమర్థత వల్ల కాంగ్రెస్ పార్టీలో విలీనమైన ఆర్పిఐ పార్టీ విఫలం చూసి అంబేద్కర్ చేసిన సామాజిక రాజకీయ ఉద్యమానికి ప్రాణం పోయాలనే ఉద్దేశంతో ఎందరో అసమర్థుల ద్వారా అవహేళనలకి గురి అవుతూ ఆర్బిఐ నుండి బయటికి వచ్చి ఉత్తరప్రదేశ్ కేంద్రంగా బహుజన సమాజాన్ని నిర్మించి అంబేద్కర్ ఉద్యమాన్ని కాన్షీరాం పునర్జీవింప చేశాడు. దశాబ్దా కాలం పైబడి ఉత్తర భారతంలో మరియు తెలుగు రాష్ట్రాల్లో విఫలమవుతున్న బీఎస్పీ వైఫల్యం చూసి కాన్షీరాం ఉద్యమానికి ప్రాణం పోయాలనే ఉద్దేశంతో ఎందరో అసమర్ధ నాయకుల నుండే వచ్చే అవహేళనలని లెక్క చేయకుండా అన్నింటినీ ఎదుర్కొంటు, 2006 లో కాన్షీరాం మరణాంతరం బీఎస్పీ నుండి బయటకు వచ్చిన విశారదన్ మహారాజ్ అంబేద్కర్ కాన్షీరాం లు చెప్పినట్టు రాజకీయేతర పునాదులు లేకుండా రాజకీయంగా విజయం సాధించలేమని కాన్షీరాం ఉద్యమానికి ఎలాగైనా కొనసాగింపు ఇవ్వాలనే దృఢమైన సంకల్పం పెట్టుకొని ఎక్కడ కూడా సైద్ధాంతికపరంగా రాజీ పడకుండా కాన్షీరాం ఆలోచనాలే శ్వాసగా జీవిస్తూ, 14 ఏళ్ళ పాటు 90% ఉన్న బీసీ ఎస్డీ ఎస్టీ మరియు అగ్రకుల ప్రజాస్వామ్య వాదుల కేంద్రంగా బలమైన సామాజిక సాంస్కృతిక రాజకీయేతర ఉద్యమాన్ని నడిపి ధర్మ సమాజ్ పార్టీ ని డా. విశారదన్ మహారాజ్ స్థాపించారు. కాన్షీరాం మరణించినప్పటి నుండి ఆయన మిషనరీ వర్క్ ని ముందుకు తీసుకెళ్లడానికి డా.విశారదన్ మహారాజ్ సైద్ధాంతిక భావజాల నిబద్ధత ఉన్న వేలాది నాయకులని, లక్షలదిగా కార్యకర్తలని నిర్మించుకున్నాడు. విశారదన్ మహరాజ్ కాన్షీరాం పని విధానంతో ఎక్కడ కూడా రాజీ పడకుండా నిబద్ధతతో 15 సంవత్సరాలుగా పనిచేస్తున్నారని అనేక మంది దళిత బహుజన నాయకులు మేధావులు విశారదన్ మహారాజ్ ని తెలంగాణ కాన్షీరాం అని, మరికొందరు సౌత్ ఇండియా కాన్షీరాం అంటున్నారు మరికొంత మంది మేధావులు భవిష్యత్తులో కాన్షీరాం ఆలోచనలకు నిజమైన వారసుడు విశారదన్ మహారాజ్ అవుతారని జోస్యం చెప్తున్నారు. నేడు తెలంగాణ రాష్ట్రంలో అణగారిన వర్గాలు అగ్రకుల పార్టీలను రాజ్యాధికారంలో జనాభా దామాషా ప్రకారం వాటా అడిగే చైతన్యనికి వచ్చారంటే అందుకు ప్రధానంగా గత దశాబ్ద కాలంగా విశారదన్ మహారాజ్ చేసిన సామాజిక రాజకీయ సాంస్కృతిక చైతన్యమేనని, అంతే కాకుండా కాన్షీరాంకి మరో రూపమే విశారదన్ మహారాజ్ అని అనేక మంది దళిత బహుజన మేధావులు, నాయకులు తెలుపుతున్నారు. కాబట్టి అంతిమంగా నేడు తెలంగాణలోని అణగారిన వర్గాల నాయకులు విశారదన్ మహారాజ్ నాయకత్వంలో బహుజన రాజ్యాధికారాన్ని సాధించుకోవాల్సిన చారిత్రక అవసరత ఉన్నది.

**– పుల్లెంల గణేష్**
**9553041549**

# సినిమా రివ్యూ

'క' తో బ్లాక్ బస్టర్ కొట్టి ఫామ్లోకి వచ్చిన కిరణ్ అబ్బవరం ఇప్పుడు 'దిల్ రూబా' అనే లవ్ స్టోరీతో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. మరి దీంతో మరో హిట్ ను తన ఖాతాలో వేసుకున్నాడా? లేదా? అనేది ఈ రివ్యూ ద్వారా తెలుసుకుందాం రండి :




**కథ :** సిద్ధు అలియాస్ సిద్దార్థ్ రెడ్డి(కిరణ్ అబ్బవరం) ఉడుకురక్తం.ఇతని దృష్టిలో సారీ, థాంక్స్ అనే పదాలకి చాలా విలువ ఉంది అని చెబుతుంటాడు. వాటిని వాడే సందర్భానికి కూడా గౌరవం ఉండాలనేది అతని తపన. వీటి వల్ల వచ్చే కాన్ఫ్లిక్ట్ లో భాగంగా అతని మాజీ ప్రేయసి మ్యాగీ (కథి దేవిసన్) ను దూరం చేసుకుంటాడు. తర్వాత ఇతని లైఫ్లోకి అంజలి (రుక్సర్ ధిల్లాన్) అనే మరో అమ్మాయి వస్తుంది. ఈమెతో కూడా సిద్ధుకి చాలా వరకు అలాంటి సమస్యలే వచ్చి పడతాయి. దీంతో అతని మాజీ ప్రేయసి సాయం కోరతాడు. ఆమె ఇతని లవ్ లైఫ్ లో వచ్చిన సమస్యలు తీర్చుకోవడానికి ఎలా సాయపడింది. మరోపక్క విక్కీ అనే వ్యక్తి సిద్ధుని ఎందుకు టార్గెట్ చేస్తూ ఉంటాడు? అలాగే జోకర్ (జాన్ విజయ్) పాత్ర ఏమిటి? అసలు మ్యాగీతో సిద్ధు ఎందుకు విడిపోయాడు? అలాగే అంజలి, సిద్ధు..ల ప్రేమ గెలిచిందా? లేదా? ఇలాంటి ప్రశ్నలకి సమాధానమే మిగిలిన సినిమా.

**విశ్లేషణ :** 'దిల్ రూబా' లో పెద్దగా కథ ఏమీ ఉండదు అని ఈపాటికే అందరికీ ఒక క్లారిటీ వచ్చేసి ఉంటుంది. ఒక సాదా సీదా పాయింట్ ని 2 గంటల 32 నిమిషాలు చెప్పాలని అనుకున్నాడు దర్శకుడు విశ్వ కరుణ్. ఈ క్రమంలో యూత్ కి నచ్చే కొన్ని డైలాగులు, రొమాంటిక్ సీన్స్ బాగానే డిజైన్ చేసుకున్నాడు. కానీ హీరో క్యారెక్టరైజేషన్ విషయంలో తేడా కొట్టేసింది. ఓ స్టార్ హీరోకి పెట్టినట్టు ఇష్టమొచ్చినట్టు ఫైట్లు వంటివి పెట్టేశాడు. అవి ఎలివేషన్స్ అని అనుకోమన్నట్టు ఉంటాయి. కానీ కథ ఏంటో సరిగ్గా ఓ ఐడియా రాకుండా ఇలాంటి పైపై మెరుపులతో ఆడియన్స్ ఎంతవరకు కనెక్ట్ అవ్వగలరు.. ఎంతవరకు టైం పాస్ అనుకోగలరు.

పూరీ జగన్నాథ్, సుకుమార్, సందీప్ రెడ్డి వంగా వంటి దర్శకుల సినిమాలను దర్శకుడు వరుసపెట్టి చూసుకుని 'దిల్ రూబా' స్క్రిప్ట్ ని డిజైన్ చేసుకున్నట్టు ఉన్నాడు. ఎక్కడా కూడా అతని మార్క్ కనిపించదు. ఇందాక చెప్పుకున్నట్టు.. ఆ టాప్ దర్శకుల సినిమాల్లోని సీన్స్ ని అక్కడక్కడా చూస్తున్నట్టు అనిపిస్తుంది. ఎక్కడా కూడా సినిమా వేగం పుంజుకోదు. ప్రీ రిలీజ్ ఈవెంట్లో నిర్మాతల్లో ఒకరైన రవి చెప్పినట్టు ఫైట్స్ విషయంలో బాగా శ్రద్ధ పెట్టినట్టు ఉన్నారు. ఒకటి, రెండు ఫైట్లు బాగున్నాయి. కానీ వాటికి కిరణ్ కటౌట్ ఎందుకో సరిపోలేదేమో అనిపిస్తుంది. సామ్ సి ఎస్ బ్యాక్ గ్రౌండ్ స్కోర్ థ్రిల్లర్ అండ్ యాక్షన్ సినిమాలకి మాత్రమే సెట్ అవుతుంది అని మరోమారు ప్రూవ్ చేసిన సినిమా దిల్ రూబా. విశ్వాస్ డేనియల్ సినిమాటోగ్రఫీ మాత్రం అదిరిపోయింది అని చెప్పాలి. సినిమాకి పెట్టిన బడ్జెట్కి సినిమాటోగ్రాఫర్ పనితనం వల్ల న్యాయం జరిగింది అని చెప్పొచ్చు.

**నటీనటుల విషయానికి వస్తే..** కిరణ్ అబ్బవరం గత సినిమాలతో పోలిస్తే హ్యాండ్సమ్ గా, ఎనర్జిటిక్ గా కనిపించాడు. కానీ డైలాగ్స్ వద్ద కిరణ్ దొరికిపోతూ ఉంటాడు. అతను లౌడ్ గా డైలాగ్స్ చెబుతున్న టైంలో ఎంత ఇబ్బంది పడతాడో అందరికీ క్లియర్ గా తెలిసిపోతూ ఉంటుంది. దిల్ రూబా విషయంలో కూడా అదే జరిగింది.

అలాగే అతన్ని తమిళ స్టార్ హీరో విజయ్ ని చూపించినట్టు ఫైట్స్ లో స్లో మోషన్లో చూపించమని మేకర్స్ ని ఎక్కువగా డిమాండ్ చేస్తాడు అనుకుంట అలాంటి షాట్స్ కూడా ఇందులో ఎక్కువగా కనిపిస్తాయి. హీరోయిన్లు రుక్సర్ ఎప్పటిలానే గ్లామర్ గా కనిపించింది. మరో హీరోయిన్ కథి దేవిసన్ హీరో కిరణ్ కంటే ఎక్కువ వయసున్న అమ్మాయిలా కనిపించింది. ఆమె గ్లామర్ అంతగా ఆకట్టుకోదు. జాన్ విజయ్ బాగానే చేశాడు.

**ప్లస్ పాయింట్స్ :** సినిమాటోగ్రఫీ, డైలాగ్స్, 2 ఫైట్లు
**మైనస్ పాయింట్స్ :** డైరెక్షన్, సాగదీత

మొత్తంగా ఈ 'దిల్ రూబా' .. పై పై మెరుపులతో ప్యాక్ చేసిన కథ. ఓపిక ఉంటే తప్ప థియేటర్లో రెండున్నర గంటల పాటు కూర్చుని చూడటం కష్టం.

---

హీరో నాని నిర్మాతగా కూడా తన అభిరుచి చాటుకునే సినిమాలు చేస్తూ అందరి ప్రశంసలు అందుకుంటున్న సంగతి కొత్తదేమీ కాదు. మంచి కథ దొరికితే యువ హీరోలతో నిర్మించడానికి నాని ముందు వరుసలో ఉంటున్నారు. 'అ!' 'హిట్' వంటివి వేటికవే ప్రత్యేకమైనవి. ఇప్పుడు 'కోర్ట్' అనే సినిమాని ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు. ఇందులో ప్రియదర్శి హీరో. మార్చి 14 న విడుదల కానుంది. అయితే రెండు రోజుల ముందే ప్రీమియర్స్ వేశారు. మరి ఈ సినిమా ప్రేక్షకులను మెప్పుకునే విధంగా ఉందో? లేదో? ఈ రివ్యూ ద్వారా తెలుసుకుందాం రండి :




**కథ :**
చంద్రశేఖర్(హర్ష్ రోషన్) వయసు 19 ఏళ్ళు. అతను ఓ మైనర్ అమ్మాయి జాబిలి(శ్రీదేవి ఆపళ్ళ) ని ప్రేమిస్తాడు. ఆమెకు మేనమామ అయినటువంటి మంగపతికి(శివాజీ) చాదస్తం బాగా ఎక్కువ. తమ ఇంటి ఆడపిల్లలే తన పరువు అనుకుంటాడు. పిల్లలు స్లీవ్ లెస్ డ్రెస్సులు వేసుకుంటే తమ పరువు పోతుంది అని భావించి కుటుంబ సభ్యులను తిట్టిపోసే రకం. అంతేకాదు తమ ఇంటి ఆడపిల్లలతో బయట అబ్బాయిలు ముఖ్యంగా పేద ఇంటికి చెందిన అబ్బాయిలు మాట్లాడుతున్నారు అని తెలిసినా తట్టుకోలేక వాళ్ళ కుటుంబ సభ్యులపై తప్పుడు కేసులు పెట్టి అరెస్ట్ అయ్యేలా చేస్తుంటాడు.

అలాంటి వ్యక్తికి చంద్రశేఖర్,జాబిలి వ్యవహారం తెలిస్తే ఊరుకుంటాడా? అందరూ ఊహించినట్టే.. చంద్రశేఖర్ పై ఫోక్సో వంటి కనికరం లేని కేసులు పెట్టి అరెస్ట్ చేయించి అతని కుటుంబాన్ని వేధిస్తూ ఉంటాడు. రెండు రోజుల్లో ఫైనల్ జడ్జిమెంట్ అనుకున్న టైంలో తేజ(ప్రియదర్శి) ఈ కేసుని టేకప్ చేస్తాడు. ఎన్నో ప్రతికూల పరిస్థితుల నడుమ అతను ఈ కేసుని ఎలా వాదించాడు? చంద్రశేఖర్ నిర్దోషి అని ఎలా నిరూపించగలిగాడు? అనే ప్రశ్నలకి సమాధానం మిగిలిన సినిమా.

**విశ్లేషణ :**
దర్శకుడు రామ్ జగదీశ్ 'కోర్ట్' కథ ఏంటి? అన్నది ట్రైలర్లోనే చెప్పేశాడు. సినిమా ఫస్ట్ హాఫ్ అంతా మంగపతి స్వభావం ఎలాంటిది? అతను తన ఇంటి ఆడపిల్లల విషయంలో ఎలా ఆలోచిస్తాడు? అసలు చందూ, జాబిలి ఇతని కంట్లో ఎలా పడతారు? అనే అంశాల చుట్టూనే డిజైన్ చేసుకున్నాడు. తేజ కేసుని టేకప్ చేయడంతో ఇంటర్వెల్ కార్డు పడుతుంది. ఈ క్రమంలో వచ్చే లవ్ స్టోరీ నిబ్బా, నిబ్బిలా ట్రాక్ మాదిరి అనిపిస్తుంది. ఒక దశలో వాళ్ళపై కోపం కూడా వస్తుంది. మంగపతే వీళ్ళకి కరెక్ట్ అనే ఫీలింగ్ కలుగుతుంది. మరోపక్క 19 ఏళ్ళ కుర్రాడిగా కనిపించిన హర్ష్ పై కూడా ఆడియన్స్ ఎటువంటి సింపతీ కలగదు.

అలాగే అతనిపై ఆపోనెంట్ లాయర్ పెట్టే కేసులు.. వాటిని అతను వాదించే విధానం.. అన్నీ సాదా సీదాగానే అనిపిస్తాయి. హీరో వీటిని ఇలా సాల్వ్ చేసేయొచ్చు అనే ఆలోచన కూడా మైండ్లోకి వచ్చేస్తుంది. అలాంటప్పుడు సెకండాఫ్ పై ఆసక్తి ఎలా కలుగుతుంది. కానీ ఇక్కడ దర్శకుడికి వేరే ఆప్షన్ లేదు. కోర్టులో ప్రియదర్శి కేసుని ఎలా వాదిస్తాడు అనే లైన్ పైనే సెకండాఫ్ మొదలవుతుంది. ఈ క్రమంలో ఆపొనెంట్ లాయర్ ఓ మెలిక పెడతాడు. అది సాల్వ్ చేయలేనిది అని హీరో కూడా చేతులెత్తేసి వెళ్ళిపోతాడు.

సరిగ్గా ఇదే సినిమాకి హైలెట్ అయ్యింది. చివరి 40 నిమిషాలు దర్శకుడు బాగా రాసుకున్నాడు. అందువల్ల కొంచెం ఎక్కువ మార్కులతో సినిమా పాసైపోతుంది. టెక్నికల్ గా కథకి ఎంత అవసరమో వాటినే నిర్మాతలైన నాని, ప్రశాంతి సమకూర్చారు. అవి ఎక్కడా లోటు అనిపించవు. అంతకు మించి అవసరం లేదు కూడా.

**నటీనటుల విషయానికి వస్తే..**
ఈ విభాగంలో మంగపతి రోల్ చేసిన శివాజీకి ఎక్కువ మార్కులు పడతాయి. అతని రోల్ ని ఆడియన్స్ బాగా ఎంజాయ్ చేస్తారు. కానీ ఆ పాత్రని ముగించిన విధానం అంతగా ఆకట్టుకోదు. రోహిణి పాత్ర సాధాసీదాగా ఉంటుంది. సురభి ప్రభావతి చాలా బాగా నటించారు. శివాజీ తర్వాత ఎక్కువ మార్కులు ఈమెకే పడతాయి. శుభలేఖ సుధాకర్, వడ్లమాని శ్రీనివాసరావు ప్యాడింగ్ ఆర్టిస్టులుగా మిగిలిపోయారు. హర్ష్ రోషన్, ఆపళ్ళ బాగానే చేశారు.

**ప్లస్ పాయింట్స్ :** శివాజీ పెర్ఫార్మన్స్, కోర్ట్ సీన్స్, క్లైమాక్స్
**మైనస్ పాయింట్స్ :** ఫస్ట్ హాఫ్ లో వచ్చే లవ్ ట్రాక్

మొత్తంగా.. 'కోర్ట్' .. 'జై భీమ్' అంత గొప్ప సినిమా కాదు. కానీ పర్వాలేదు అనిపిస్తుంది. ఓటీటీకి ఇది పర్ఫెక్ట్ సినిమా. థియేటర్లలో టికెట్లు తెగే రేంజ్లో అయితే కాదు. మరి బాక్సాఫీస్ వద్ద ఎలా పెర్ఫార్మ్ చేస్తుందో చూడాలి

(గమనిక: వ్యక్తిగత జాతకము అనగా వ్యక్తి పుట్టి నపుడు అతని సమయం, స్థలం, జన్మ వివరాలు ఆధారముగా నిర్మించిన జన్మకుండలి ప్రకారము వ్యక్తికి నడుస్తున్న దశలు, అంతర్దశలు ప్రధానము. గోచారం ఫలితాలు చూసుకునేటప్పుడు ప్రధానముగా వ్యక్తిగత జాతకము లోని దశ అంతర్దశలు కూడా కలిపి చూసుకోవాలి. గోచార రీత్యా రాశి ఫలాలు అశుభము గా ఉండి దోషాలు ఉన్నప్పటికీ, జననకాల దశ ఫలములు శుభము గా ఉంటే రాశి ప్రస్తుత అశుభ ఫలితాలు స్వల్పంగానే ఉంటాయి. చిన్న చిన్న పరిహారాలు పాటించి శుభ ఫలితాలు పొందగలరు)


నిర్వహణ :
స్వర్ణకంకణ సన్మానిత, జ్యోతిష్య చూడామణి, జ్యోతిర్వాస్తు ప్రజ్ఞా విశారద
డా॥ఈడ్పుగంటి పద్మజారాణి
91 9849250852, 91 7506976164
padma.suryapaper@gmail.com




# 16.3.2025 నుండి 22.3.2025 వరకు ద్వాదశ రాశి ఫలితాలు



## మేష రాశి
అశ్విని 1,2,3,4 పాదములు , భరణి 1,2,3,4 పాదములు కృత్తిక 1వ పాదము

వారం ప్రారంభంలోసంతృప్తి తక్కువగా ఉంటుంది. శ్రమతో కార్యక్రమాలు ప్రారంభిస్తారు. వృత్తికి సంబంధించిన విషయాలు కొంతవరకు లాభదాయకంగా ఉంటాయి. ఆరోగ్య విషయంలో శ్రద్ధ అవసరం శ్రమతో గౌరవాన్ని ఆదాయాన్ని పెంచుకుంటారు. శత్రువుల మీద విజయం సాధిస్తారు. రోగ నిరోధకశక్తిని పెంచుకోవాలి నైపుణ్యాలు పెరుగుతాయి. న్యాయ సంబంధమైన విషయాలు అనుకూలంగా ఉంటాయి. నూతన వృత్తుల కొరకు ప్రయత్నాలు ఒక కొలిక్కి వస్తాయి. వారం మధ్యలో మైత్రి బంధాలు బాగుంటాయి సంఘంలో గుర్తింపు గౌరవం అభివృద్ధికరంగా ఉంటుంది. జీవిత భాగస్వామితో అనుకూలమైన వాతావరణం. తదుపరి గృహాలంకరణ కొరకు, వ్యక్తిగత అవసరముల కొరకు కొనుగోలు ప్రయత్నం చేస్తారు.



## వృషభరాశి
కృత్తిక 2,3,4 పాదములు ,రోహిణి 1,2,3,4 పాదములు మృగశిర 1,2 పాదములు

వారం ప్రారంభంలో తల్లితండ్రుల సహకారంతో భవిష్యత్తు ప్రణాళికలు రూపొందించుకుంటారు. సృజనాత్మకత బాగుంటుంది. ఇష్టమైన వ్యక్తుల కొరకు, లేదా సంతానము అభివృద్ధి కొరకు అధికమైన ఖర్చులు చేస్తారు. వృత్తిపరమైన విషయాలు అనుకూలంగా ఉంటాయి.వ్యాపార భాగస్వాములతో మైత్రి బంధాలు బాగుంటాయి. శ్రమకి తగిన గుర్తింపు గౌరవం లభిస్తుంది.వ్యాపారాన్ని విస్తరించే ఆలోచనలో ఉంటారు. ఆత్మవిశ్వాసం పెరుగుతుంది. సోషల్ మీడియా మొదలైన చోట్ల మీ నెట్వర్క్ ఉపయోగించి వృత్తి వ్యాపారాల్లో అభివృద్ధి కొరకు కొత్త కమ్యూనికేషన్ విధానాలు రూపొందిస్తారు. ఆదాయం కన్నా శ్రమకి తగిన గౌరవము గుర్తింపు లభిస్తుంది. వ్యాపార భాగస్వాములతోనూ, ఉన్నతాధికారులు రాజకీయ నాయకుల సహకారం.



## మిధున రాశి
మృగశిర 3,4 పాదములు, ఆరుద్ర 1,2,3,4 పాదములు పునర్వసు 1,2,3 పాదములు

వారం ప్రారంభంలో చంద్రుడు కేతువు తో కలిసి చతుర్ధ స్థానంలో ఉండటం వల్లప్రశాంతత తక్కువగా ఉంటుంది. ముఖ్యంగా ఉన్నత వ్యవసాయము, తల్లి ఆరోగ్యం, విద్యా సంబంధమైన విషయాలు, గృహ వాహన అంశాల మీద ఎక్కువ ఫోకస్ చేస్తారు. తండ్రి పెద్దల సహకారం సామాన్యం గా అందుతుంది. ఆధ్యాత్మిక ఆలోచనలు అధికంగా ఉంటాయి.విద్యార్థుల కష్టంతో పనిచేసే శ్రమతో విజయాలు సాధిస్తారు. వ్యక్తిగత ఆరోగ్యం మీద, ముఖ్యంగా కంటికి సంబంధించిన శ్రద్ధ అవసరం. ధైర్యం, పరాక్రమం, నిర్ణయ సామర్థ్యం, కమ్యూనికేషన్ విధానం పెరుగుతాయి. వారం మధ్యలో సంతానం యొక్క అభివృద్ధి ఎదుగుదల కొరకు ఆందోళన అధికంగా ఉంటుంది.



## కర్కాటక రాశి
పునర్వసు 4వ పాదము పుష్యమి 1,2,3,4 పాదములు ఆశ్లేష 1,2,3,4 పాదములు

వారం ప్రారంభంలోమీ ఆలోచనలకి, సామర్థ్యానికి తగిన గుర్తింపు. ఆత్మీయ ఆధ్యాత్మిక వ్యక్తుల సహకారం బాగుంటుంది . కుటుంబములోని ముఖ్య వ్యక్తులతో, వారి యొక్క సహకారంతో వ్యాపారంలో అభివృద్ధి సాధిస్తారు. వ్యాపార అంశాలు శ్రమతో, అధిక ఒత్తిడితో కూడుకొని ఉన్నప్పటికీ మీ సహజ సృజనాత్మకతతో మంచి ఆలోచనలతో సరియైన కమ్యూనికేషన్‌తో అనుకున్నవి సాధించగలుగుతారు. వృత్తి పరమైన విషయాలలోనూ, సంతాన సంబంధ అభివృద్ధి ఆలోచనలు వల్ల ఇబ్బందికరంగా ఉన్నప్పటికీ ఆత్మీయులైన వ్యక్తుల తో చర్చించి సమన్వయపరిచి పరిస్థితులను అధిగమించగలుగుతారు. నిర్ణయ సామర్థ్యం ఉంటుంది ప్రశాంతత పెరుగు తుంది వృత్తిలో నిర్ణయాలు తీసుకుంటారు. విద్యార్థులు విద్యాసంబంధమైన విషయాలలో కొంత శ్రద్ధ చూపించాలి



## సింహ రాశి
మఖ 1,2,3,4 పాదములు, పుబ్బ 1,2,3,4 పాదములు ఉత్తర 1వ పాదము

వారం ప్రారంభంలో ఆర్థిక సంబంధమైన అంశాలు అపార్థాలు చికాకులు రాకుండా కుటుంబ సభ్యులతో, స్నేహితులతో పరుషమైన మాటల వల్ల, జాగ్రత్త వహించాలి. ఉద్వేగాలు నియంత్రించుకోవాలి. ప్రయాణ విషయాలు, తొందరపాటు నిర్ణయాలు, డ్రైవింగ్ సంబంధించి జాగ్రత్తలు తీసుకోవాలి. సంతానానికి విద్యా సంబంధమైన విషయాలలో అభివృద్ధి, జీవిత భాగస్వామికి వృత్తికి సంబంధించిన అంశాలలో తగిన గుర్తింపు గౌరవం, నూతన అవకాశాలు. పలుకుబడి కలిగిన గౌరవనీయులైన గురు సంబంధీకులు, కళా రంగంలో ఉన్న వ్యక్తుల్నికలుస్తారు. మధ్యలో మంచి నిర్ణయాలు తీసుకుంటారు పరాక్రమం పెరుగుతుంది, కింద వ్యక్తులు మీకు సహకారము ఇస్తారు. వారసత్వపు ఆస్తుల గురించి తల్లితండ్రుల తరపు బంధువులతో దీర్ఘంగా చర్చలు.



## కన్యా రాశి
ఉత్తర 2,3,4 పాదములు, హస్త 1,2,3,4 పాదములు చిత్త 1,2 పాదములు

వారం ప్రారంభంలో వైరాగ్య ఆలోచనలు, ఆరోగ్య సంబంధమైన ఖర్చులు అధికంగా ఉంటాయి. ఆకస్మిక నిర్ణయాలు కొంత కన్ఫ్యూషన్ ఇస్తాయి. సంతానము విద్యా విషయాలు, కుటుంబ బాధ్యతలు ప్రశాంతతని తగ్గిస్తాయి. కుటుంబ వాతావరణం, ఆర్థిక అంశాలు చర్చలు ఘర్షణాత్మకంగా ఉండే అవకాశం వీలైనంత మౌనం మంచిది. మాటల వల్ల అపార్థాలు రాకుండా ఉండడం మేలు. తదుపరి మీ సామర్థ్యం పెరుగుతుంది,ఆర్థిక విషయాలు హెచ్చుతగ్గులు. రుణముల విషయంలో రుణదాతలు ఒత్తిడి అధికంగా ఉంటుంది. తండ్రిగారి సహకారం లభిస్తుంది. ఇతరుల సహాయంతో మీ పనులు సులభంగా నెరవేర్చుకోగలుగుతారు, తండ్రి ఆరోగ్యం మీద శ్రద్ధ తీసుకుంటారు. చివరిలో స్థిరాస్తులు, కొనుగోలులో మోసపోకుండా జాగ్రత్త వహించాలి



## తులారాశి
చిత్త 3,4 పాదములు స్వాతి 1,2,3,4 పాదములు , విశాఖ 1,2,3 పాదములు

వారం ప్రారంభంలోమానసిక ఒత్తిడి విషయంలో యోగ మెడిటేషన్ మంచిది ముఖ్యంగా భావ ప్రకటన సమయంలో భావోద్రేగాలను నియంత్రించుకోవాలి. ముఖ్యమైన విషయాలు, గవర్నమెంట్ సంబంధ పనుల విషయం, రుణములు ఆర్థిక అంశాలు వాయిదా పడ్డం, ఆలస్యాలు చికాకును కలిగిస్తాయి. సమయానికి ఆహార స్వీకరణ నిద్ర విశ్రాంతి అవసరం. బంధువర్గంతో మాట పట్టింపులు లేకుండా ముందుకు వెళ్లాలి. అధిక ఒత్తిడి శ్రమ, ముఖ్యముగా వ్యాపార భాగస్వామి వ్యవహారాలలోనూ ప్రయాణాలలోనూ అధికంగా ఉంటాయి. జీవిత భాగస్వామి తరుపు బంధువులతో ఆర్థిక, సహకార సంబంధమైన విషయాలలో చికాకులు రాకుండా, వివాదాలు లేకుండా ముందుకు వెళ్లాలి. మీ ఆలోచనలు గౌరవనీయంగా ఉంటాయి,



## వృశ్చిక రాశి
విశాఖ 4 పాదము అనురాధ 1,2,3,4 పాదములు, జ్యేష్ఠ 1,2,3,4 పాదములు

వారం ప్రారంభంలో ఆర్థిక అంశాలు, పెద్దల సహకారం లభిస్తాయి. శత్రు రోగ రుణాలు మీద విజయం సాధిస్తారు. రుణాలు వసూలు అవుతాయి రోగ నిరోధక శక్తి పెరుగుతుంది పోటీలలో విజయాలు సాధిస్తారు. తండ్రితో అభిప్రాయ బేధాలు రాకుండా జాగ్రత్త తీసుకోవాలి. పడిన శ్రమకి తగిన ప్రతిఫలం లభిస్తుంది ఆగిన పనులు ముందుకు సాగుతాయి చిన్ననాటి మిత్రులను కలుస్తారు. వృత్తి సంబంధమైన విషయాలు కొంతవరకు అనుకూలం. సంఘంలో గుర్తింపు గౌరవం లభిస్తుంది వారం మధ్యలో వృత్తిలో శ్రమ, ఖర్చులు, సమయానికి విశ్రాంతి లోపం. కొలీగ్స్ సహకారంతో సమ యానికి పనులు నిర్వర్తించడానికి, పై అధికారులతో మాట పడకుండా ఉండడానికి అధిక శ్రమ చేస్తారు. తదుపరి ఆరోగ్యము, ఆర్థిక అంశాలు కొంత ఇబ్బంది, పనులు వాయిదా వేస్తారు.



## ధనస్సు రాశి
మూల 1,2,3,4 పాదములు పూర్వాషాఢ 1,2,3,4 పాదములు ఉత్తరషాఢ 1వ పాదము

వారం ప్రారంభంలో శ్రమ బాధ్యతలు అధికంగా ఉంటాయి గౌరవం దక్కుతుంది వృత్తి సంబంధించిన విషయాలలో మార్గదర్శకులతో పెద్దలతో కొలీగ్స్ తో విభేదాలు రాకుండా జాగ్రత్తగా ఉండాలి. ప్రశాంతత తక్కువగా ఉంటుంది.ఆర్థిక అంశాలు అనుకూలం. వృత్తిపరమైన విషయాలలో మీ ఆలోచనలు ఆశించిన స్థాయిలో ఫలితములు కొంతవరకు ఉంటాయి. ఆత్మీయులైన ఇష్టమైన వ్యక్తులు సంప్రదింపులు సామాన్యం. వారం మధ్యలో ఎదురుచూస్తున్న వర్తమానాలు అందుకుంటారు, ఆగిన పనులు ముందుకెడతాయి. ఆర్థిక విషయాలు, సంతాన విషయాలు, ఉపాసన అనుకూలంగా ఉంటాయి. తల్లితరపు బంధువులతో తో మీ ఆలోచనలు అనుకూలంగా ఉంటాయి. సంతోషకరమైన వాతావరణాన్ని గడుపుతారు.



## మకర రాశి
ఉత్తరషాఢ 2,3,4 పాదములు, శ్రవణం 1,2,3,4 పాదములు ధనిష్ఠ 1,2 పాదములు

వారం ప్రారంభంలో కుటుంబ కార్యక్రమాలు అనుకూలంగా ఉంటాయి. ఆర్థిక సంబంధమైన విషయాలు, శుభకార్యాల నిమి త్తం చర్చలు జరుగుతాయి. కుటుంబ పెద్దల్ని శ్రేయోభిలాషులని కలిసి వారి ఆశీస్సులు తీసుకుంటారు దూర ప్రయాణాలు ఒత్తిడి అలసటతో కార్యాలు ప్రారంభిస్తారు. ఉన్నత విద్య కొరకు ప్రయత్నం చేసే విద్యార్థులకు శ్రమతో ఫలితాలు. వారం మధ్యలో వృత్తి సంబంధమైన విషయాలు. మీ సృజనాత్మకత, కొలీగ్స్ సహకారంతో పనులు పూర్తి చేయడం, వ్యాపార వ్యవహారాలు అనుకూలంగా ఉండడం, ఆశించిన ఫలితాలు. ఎదురు చూసిన వార్తలు అందుకుంటారు ఆలోచనలు ఫలిస్తాయి. శత్రువుల మీద విజయం సాధిస్తారు రుణ సంబంధమైన విషయాలు అనుకూలంగా ఉంటాయి



## కుంభ రాశి
ధనిష్ఠ 3,4 పాదములు శతభిషం 1,2,3,4 పాదములు, పూర్వాభాద్ర 1,2,3 పాదములు

వారం ప్రారంభంలోమాటల విభేదాలు రాకుండా జాగ్రత్తగా ఉండాలి. కుటుంబ సభ్యులతో ఘర్షణాత్మకమైన వైఖరి మానసికంగా ఏదో తెలియని నిరాశ గందరగోళం. అన్నదమ్ములతో మాట పట్టింపులు రాకుండా జాగ్రత్త వహించాలి. అనుకోని ఆందోళనలు, ఆకస్మిక ప్రయాణాలు చికాకులు ఇబ్బంది కలిగిస్తాయి. ముఖ్యమైన కార్యక్రమాలు వాయిదా. ఆరోగ్యం ప్రత్యేక శ్రద్ధ. ప్రశాంతత కొరకు మెడిటేషన్ దైవారాధన ఆధ్యాత్మిక ప్రదేశ సందర్శన. వారం మధ్యలో ఉన్నత విద్య కొరకు ప్రయత్నం చేస్తే విద్యార్థులకు మిత్రుల సహకారంతో అవకాశాలు. జీవిత భాగస్వామి బంధువుల సహకారంతో వ్యక్తులకు ప్రయత్నాలు ఫలిస్తాయి. వృత్తిపరమైన విషయాలలో అధికారులతో రాజకీయ నాయకులతో చర్చించి కొత్త నిర్ణయాలు తీసుకుంటారు.



## మీనరాశి
పూర్వాభాద్ర 4 వ పాదము ఉత్తరాభాద్ర 1,2,3,4 పాదములు రేవతి 1,2,3,4 పాదములు

ప్రారంభంలోనూతన వ్యక్తులతో వ్యాపార భాగస్వాములతో ఆర్థికపరమైన విషయాలలో ఘర్షణాత్మకమైన పరిస్థితులు రాకుండా జాగ్రత్త పడాలి. అప్పుడే మైత్రి బంధాలు బలపడతాయి, తగిన గుర్తింపు గౌరవం. ఉద్వేగాలు చాలా అధికంగా ఉంటాయి. ఆరోగ్య విషయంలో శ్రద్ధ తీసుకోవాలి. ముఖ్యంగా పనులు వాయిదా ఆటంకాలు చికాకును కలిగిస్తాయి మానసిక ప్రశాంతత తగ్గుతుంది. ఆకస్మికమైన ఆధ్యాత్మిక పరమైన ఖర్చులు డొనేషన్లు చారిటబుల్ ట్రస్టుల విషయంలోనూ శుభకార్యాల నిమిత్తం అధికంగా ఉంటాయి. వారం మధ్యలో ఉద్వేగాలను నియంత్రించుకోవా లి. రోగ నిరోధక శక్తిని పెంచుకుంటూ, యోగ మెడిటేషన్ మొదలైంది చేయడానికి ప్రయత్నం చేయాలి. తదుపరి ఉన్నత విద్య కొరకు ప్రయత్నం

